జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం


WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

కృష్ణ | శుక్రవారం 7 ఆగస్టు 2026 | సంపుటి : 01 | సంచిక :204 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.41 । సూర్యాస్తమయం: 6.24 చంద్రోదయం: 12.47 । చంద్రాస్తమయం: 1.16 తిథి: బహుళ నవమి మ. 1.33 వరకు, తదుపరి దశమి నక్షత్రం: కృత్తిక సా. 4.52 వరకు, తదుపరి రోహిణి యోగం: వ్యాఘాతం ఉ. 11.19 వరకు, తదుపరి ధ్రువం కరణం: గరజ మ. 1.33 వరకు, తదుపరి వణిజ రా. 12.23 వరకు, తదుపరి భద్ర

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## యూపీఐపై ఛార్జీలకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్

- యూపీఐ సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- వాయిస్ ఓటుతో చర్చ లేకుండానే బిల్లు పాస్
- యూపీఐపై ఛార్జీలకు చట్టపరమైన మార్గం
- ఎండీఆర్ మినహాయింపు నిబంధన తొలగింపు
- పెద్ద వ్యాపారులకే ఛార్జీలు వర్తించే అవకాశం




## జేఈఈ తరహాలో నీట్

- నీట్‌లో పెన్, పేపర్ విధానానికి స్వస్తి
- ఆన్‌లైన్ కంప్యూటర్ ఆధారిత పరీక్షపై సమాలోచనలు : కేంద్రం
- నీట్-యూజీ ఆన్‌లైన్ విధానంలో నిర్వహణపై సుప్రీంకోర్టులో కేంద్రం అఫిడవిట్
- నీట్ యూజీ పరీక్షల నిర్వహణలో సమూల మార్పులకు కేంద్రం సన్నాహాలు

నామమాత్రంగా

# దిశ

- మహిళల భద్రతపై చట్టసవరణ: సీఎం చంద్రబాబు
- ఈనెల చివర్లోనే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభం
- అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు
- మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం మంత్రులతో పలు కీలక అంశాలపై సీఎం చర్చ
- ఆస్తుల వేలంతో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం



**అమరావతి**

ఈనెల చివర్లోనే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన తర్వాత సహచర మంత్రులతో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై చర్చించారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటిని సమర్థంగా వినియోగించుకుంటూ తాగునీటి ఎద్దడిని అధిగమించాలని, ఆ తర్వాత ప్రాధాన్యతగా పశుగ్రాసం కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈనెల 17, 18, 19, 20 తేదీల్లో 4 రోజుల పాటు శాసనసభ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సీఎం తెలిపారు. గత పాలకులు దిశ చట్టం పేరుతో ప్రజల్ని మోసగించి, కేవలం ఉత్తుత్తి పోలీస్ స్టేషన్లు, వాహనాలతో హంగామా చేశారని - మిగతా3లో



## ఆక్వా రంగానికి విద్యుత్ రాయితీ

- ఏపీ పీపీపీ పాలసీ-2026 ముసాయిదాకు ఆమోదం
- కేబినెట్ కీలక నిర్ణయాలివే
- మూడున్నర గంటలకు పైగా జరిగిన మంత్రివర్గ సమావేశం
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ యాక్ట్--2026కు గ్రీన్ సిగ్నల్

**అమరావతి**

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, రాజధాని అమరావతి నిర్మాణంలో వేగం, పారిశ్రామిక ప్రోత్సాహకాలు తదితర అంశాలు ప్రధాన అజెండాగా ఏపీ మంత్రివర్గ సమావేశం జరిగింది. అమరావతి నిర్మాణం, పారిశ్రామికాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే కొత్త చట్టాలతో పాటు పెండింగ్ వివాదాల పరిష్కారానికి ప్రత్యేక ప్రతిపాదనలను సిద్ధం చేసింది. విద్యా, వైద్య రంగాలు సహా రహదారి భద్రత, మౌలిక- మిగతా3లో

## రూ.3.25లక్షల కోట్లతో 114 రఫేల్ యుద్ధ విమానాలు

- డీల్‌పై భారత్‌కు ప్రపోజల్ పంపిన ఫ్రాన్స్- ఇక్కడే జెట్ల తయారీ!
- రూ. 3.25 లక్షల కోట్ల 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు ఫ్రాన్స్ ప్రతిపాదన
- మొత్తం 114లో 94 రఫేల్ జెట్లు భారత్‌లోనే తయారీ
- దేశీయ పారిశ్రామిక రంగానికి ఊతం




## జగన్ పర్యటనల్లో అరాచకాలు



- వీడియో విడుదల చేసిన హోం మంత్రి అనిత
- ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా వైఎస్సార్సీపీ బలప్రదర్శనలు
- పరామర్శల పేరిట జగన్ చేసిన బలప్రదర్శన వల్ల ముగ్గురు మృతి
- జగన్ పర్యటనలో అరాచకాల గురించి వీడియో విడుదల చేసిన అనిత

**అమరావతి**

గొడ్డలి పార్టీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి అడుగు బయట పెడితే రాష్ట్రంలో విధ్వంసం, అరాచకమే జరుగుతోందని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పరామర్శల పేరుతో ఉద్రిక్తతలు రెచ్చగొట్టడం, పోలీసుల విధులకు అడ్డంకులు సృష్టించడం, బలప్రదర్శనలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. - మిగతా3లో



## డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్

- విశాఖపై ప్రపంచ దిగ్గజాల చూపు.. విశాఖపై పెరుగుతున్న పెట్టుబడిదారుల ఆసక్తి
- నైట్ ఫ్రాంక్ నివేదికలో ముంబయికి ప్రపంచ టాప్-15లో చోటు
- హైదరాబాద్‌కు భారీ ప్రాజెక్టుల వరుస.. విశాఖలో గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుల అవకాశాలు
- క్లౌడ్, ఏఐతో పెరుగుతున్న డిమాండ్.. భారత్‌కు బలపడుతున్న గ్లోబల్ గుర్తింపు

# పురపోరుకు సిద్ధమవ్వండి

- ఇప్పటికే 13,291 పంచాయతీల ఓటర్ల జాబితా సిద్ధం
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్
- పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్ష
- గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ కోసం ఏకంగా 1.36 లక్షల కేంద్రాలను ఏర్పాటు




**అమరావతి**

పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాల అందుబాటు, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల సామగ్రి, వార్డుల విభజన తదితర వివిధ అంశాలపై చర్చించారు. స్థానిక పోరులో అత్యంత కీలకమైన బీసీ రిజర్వేషన్ల వ్యవహారంపై డెడికేటెడ్ కమిషన్ సమర్పించే నివేదికను జులై 31 నాటికి సమర్పించాల్సి ఉంది. అయితే మరో నెలరోజులపాటు నివేదిక సమర్పణకు సమయం పొడిగించింది. ఆగస్టు 31 నాటికి ఈ కమిషన్ నివేదిక రానుంది. ఆ తర్వాతే బీసీ రిజర్వేషన్ల అంశం ఓ కొలిక్కి రానున్నట్లు తెలుస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13,291 పంచాయతీలకు సంబంధించి ఇప్పటికే ఓటర్ల జాబితాలు సిద్ధమయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ కోసం ఏకంగా 1.36 లక్షల కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. మున్సిపల్ ఎన్నికల కోసం 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో జనాభా ప్రాతిపదికన డివిజన్లు, వార్డుల పునర్విభజన ప్రక్రియ చురుగ్గా కొనసాగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కొన్ని కోర్టు వ్యాజ్యాలు కూడా ఉన్నాయి. వీటి అన్నింటిపైనా సంబంధిత అధికారులు సమీక్ష సమావేశంలో ఎన్నికల సంఘం దృష్టికి తీసుకొచ్చారు. ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా - మిగతా3లో

## రైతుల కోసం కేంద్రం రూ.23,731 కోట్ల 'గోబర్‌ధన్' పథకం



- పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- పశువుల పేడ, వ్యవసాయ వ్యర్థాలకు పెరగనున్న డిమాండ్
- సీబీజీ ఉత్పత్తిని పది రెట్లు పెంచే లక్ష్యం
- సీబీజీకి ప్రభుత్వం మద్దతుతో స్థిర ధర
- కొత్త బయోగ్యాస్ ప్లాంట్లకు రూ.2 కోట్ల వరకు సాయం

# హద్దులు చూపారు,మరి మురికినీటి సమస్య తీరేదేప్పుడో..?

**ఏరులై పారుతున్న మురికి నీరు**
**చిన్నపాటి వర్షానికే రోడ్డు ఇరువైపులా వర్షపు నీరు**







**దువ్వూరు,ఆగస్టు06( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రంలో కర్నూలుకు పోయే రహదారి లో పోలీస్ స్టేషన్ వద్ద నుండి ఆర్ అండ్ బి సరిహద్దులను రోడ్డుకు ఇరువైపులా గత నెల 13వ తేదీన ఆర్ అండ్ బి,రెవిన్యూ,పంచాయతీ రాజ్ శాఖల అధికారులు కలిసి హద్దులను వెలికితీశారు.ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ కు చెందిన రోడ్డు మార్జిన్ స్థలం వరకు హద్దులను నిర్ణయించి గుర్తులు వేశారు.అనంతరం రెవెన్యూ అధికారులు రాతపూర్వకంగా హద్దుల సంబంధించిన సర్వే రిపోర్ట్ ఆర్ అండ్ బి అధికారులకు పంపిన వెంటనే,నివేదిక ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవటం జరుగుతుందని అధికారులు తెలపడం జరిగింది.అధికారులు మురికి నీటి సమస్యను మరిచారా లేదా నిర్లక్ష్యం చేస్తున్నారంటు ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.ఇదిలాంటే ప్రధాన రహదారిలో చిన్న పాటి వర్షానికే రోడ్డు ఇరువైపులా వర్షపు నీరు ఎక్కువ నిలవడంతో పాదాచారులకు, వాహనదారులకు చాలా ఇబ్బంది కరంగా మారింది.చాలా వరకు పలు వీధులలో నదుల్ల నీరు నిలుస్తున్నాయి. మురికినీటి వల్ల దుర్వాసన అపరిశుభ్రత వాతావరణంతో దోమల బెడదతో పాటు, పలువురు అనారోగ్యాల భారిన పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో పలు వీధులలో ప్రవహిస్తున్న మురికి నీటిసమస్య కు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# దళితులకు మౌలిక వసతులు కల్పించాలని....కెవిపిఎస్ డిమాండ్!!

**కౌతాళం, ఆగష్టు 06 ప్రజా జ్యోతి** కౌతాళం మండలం రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య మాట్లాడుతూ సామాజిక శంఖారావం కుల వివేక్షలేని సమాజం కోసం మండలంలోని 15 గ్రామాలలో సర్వేలు మాకు వచ్చినటువంటి సమస్యలను దళిత కాలనీలలో తాగునీటి సమస్య డ్రైనేజీ సిసి రోడ్లు వీధి దీపాల చాలా తీవ్రంగా ఉన్నది దళితులకు మండలంలో చాలా గ్రామాలలో స్మశాన లు లేవు వీర్లదిన్నె దోమలు దీన్ని లింగల్దిన్నె సులేకేరి తదితర గ్రామాలలో స్మశాన సమస్య చాలా తీవ్రంగా ఉన్నది దళితులకు స్మశానమున్న ముళ్ళు కంపు చెట్లతో పేరుకుపోయి పూడ్చడానికి స్థలం లేక ఇబ్బంది పడుతున్నారు అగసలదిన్నె గ్రామంలో దళితులు చాలా అవస్థలు పడుతున్నారు చాలా గ్రామాలలో దళితుల నివసిస్తున్న కాలనీవాసులకు మురుగదొడ్లు లేక మహిళలు ఆత్మ గౌరవం చంపుకొని బహిర్భూమికి వెళ్ళవలసిన కర్మం దాల్చిందని మహిళల ఆవేదనం వ్యక్తం చేయడం జరిగింది మేము ఇచ్చేటువంటి సమస్యలను ఎంపీడీవో గారు వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఎంపీడీవో ఆఫీస్ని ముట్టడిస్తామని కెవిపిఎస్ డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బి. ఈరన్న వ్యవసా కార్మిక సంఘం కార్యదర్శి ఈరన్న కెవిపిఎస్ మండల కార్యదర్శి వీరేష్ అధ్యక్షుడు చిన్న మారయ్య కెవిపిఎస్ మండల కమిటీ సభ్యులు తాయప్ప తాయన్న వీరేషు వీరప్ప తదితరులు పాల్గొనడం జరిగింది




# యూపీఐపై ఛార్జీలకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్

ప్రతిపక్షాల నినాదాల మధ్య లోక్‌సభ ఎలాంటి చర్చ లేకుండానే గురువారం పలు బిల్లులను ఆమోదించింది. ముఖ్యంగా యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఛార్జీలు విధించే అధికారం బ్యాంకులకు ఇచ్చేందుకు తీసుకువచ్చిన పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్-2007 చట్ట సవరణను లోక్‌సభ ఆమోదించింది. అనంతరం శుక్రవారానికి వాయిదాపడింది.

ఉదయం 11 గంటలకు లోక్‌సభ సమావేశం కాగానే విపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. అయోధ్య రామమందిరంలో కానుకల చోరీ, విద్యార్థులపై పోలీసు చర్య అంశాలపై హోం మంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విపక్షాల నినాదాలతో సభలో గందరగోళం నెలకొంది. దీంతో ప్రశ్నోత్తరాల కార్యక్రమం చేపట్టకుండానే స్పీకర్ సభను మధ్యాహ్నం 2గంటల వరకు వాయిదా వేశారు. ఆ తర్వాత కూడా సభలో అదే పరిస్థితి కొనసాగింది.

ఈ క్రమంలోనే ఖా×సహా ఇతర నోటిఫైడ్ డిజిటల్ చెల్లింపులపై బ్యాంకులు, సర్వీస్ ప్రొవైడర్లు ఛార్జీలు వసూలు చేసేందుకు ఉద్దేశించిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బిల్లును విపక్షాల నినాదాల మధ్యే ఎలాంటి చర్చ లేకుండా మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. 2007నాటి పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ చట్టాన్ని సవరించారు. యూపీఐ, రూపే డెబిట్ కార్డుతో చేసే డిజిటల్ చెల్లింపులపై వీణ= ఛార్జీలు విధించకుండా ఉన్న నిబంధనను తొలగించారు. ఇకపై ఏ డిజిటల్ చెల్లింపులపై ఛార్జీలు ఉండాలో కేంద్రమే నోటిఫికేషన్ ద్వారా నిర్ణయించనుంది. డిజిటల్ పేమెంట్ వ్యవస్థను నడిపే బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లకు ఆదాయం కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం బిల్లులో సవరణలు చేసింది.

**ట్యాక్సేషన్, ఇతర చట్టసవరణ బిల్లును కూడా లోక్‌సభ ఆమోదం**

ఆ తర్వాత ట్యాక్సేషన్, ఇతర చట్టసవరణ బిల్లును కూడా లోక్‌సభ ఆమోదం తెలిపింది. దేశీయ తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు భారత్?లో ఎలక్ట్రానిక్స్ వస్తువులను ఉత్పత్తి చేయడానికి కాంట్రాక్ట్ తయారీదారుని నియమించుకునే విదేశీ కంపెనీలకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆదాయపు పన్ను మినహాయింపును ఈ బిల్లు 2040-41 వరకు పొడిగిస్తుంది. ఈ బిల్లులో పేర్కొన్న నిర్దిష్ట ఎలక్ట్రానిక్ వస్తువుల్లో మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, పర్సనల్ కంప్యూటర్లు, టాబ్లెట్‌లు, సర్వర్లు వాటి కీలక భాగాలు, అనుబంధ పరికరాలు ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీలకు విడిభాగాల సరఫరాకు మద్దతుగా, కస్టమ్స్ గిడ్డంగుల్లో విడిభాగాలను నిల్వ చేసి, వాటిని భారత్?లోని కాంట్రాక్ట్ తయారీదారుకు సరఫరా చేసే విదేశీ కంపెనీలకు 2040-41 వరకు 15 సంవత్సరాల పాటు ఆదాయపు పన్ను (ఐటీ) మినహాయింపును ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది.

ఇంకా భారతీయ డేటా సెంటర్లను ఉపయోగించే విదేశీ క్లౌడ్ కంపెనీలకు ఉన్న అనుమతి, నోటిఫికేషన్ అవసరాలను కూడా ఈ బిల్లు తొలగిస్తుంది. భారతీయ డేటా సెంటర్లను కేవలం ప్రత్యక్ష యాజమాన్యం కింద కాకుండా, లీజు ప్రాతిపదికన నిర్వహించాలని కూడా ఇది ప్రతిపాదిస్తోంది. ప్రపంచ పెట్టుబడులు, తయారీ, వ్యాపారాలు భారతదేశానికి వచ్చి స్థిరపడటానికి మరింత ఆకర్షణీయమైన ప్రదేశంగా మార్చడమే ఈ బిల్లులోని ప్రతిపాదనల ఏకైక లక్ష్యమని ఆర్థిక మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి.

ప్రస్తుతం జరుగుతున్న వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభలో ఆమోదం పొందిన ఏడో బిల్లు ఇది. అయితే, ఎలాంటి చర్చ లేకుండా ఆమోదం పొందిన ఐదో బిల్లు ఇది. పేపర్ లీక్ నిరోధక చట్టాన్ని సవరించే బిల్లుపై సభ 10 గంటల పాటు చర్చించి ఆమోదించింది. అటు జాతీయ గేయం 'వందేమాతరం'ను అవమానించడాన్ని శిక్షార్హమైన నేరంగా పరిగణించే బిల్లుపై ఇద్దరు సభ్యులు పాల్గొనగా, దానిపై క్లుప్తంగా చర్చ జరిగిన తర్వాత ఆమోదించింది.



## డీఎస్సీ 2025 అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి

**విద్యాశాఖ మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలి**
**విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలి**
**నిరుద్యోగ యువతికి తక్షణమే నిరుద్యోగ భృతి ప్రకటించాలి**
**వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్**

**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** డీఎస్సీ 2025 నియామకాలలో చోటుచేసుకున్న అక్రమాలపై వెంటనే సీబీఐ తో విచారణ జరిపించాలని వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్ అన్నారు. వైఎస్సార్సీపీ పార్టీ ఆదేశాల మేరకు గురువారం నాడు ఆమదాలవలస మున్సిపాలిటీ ,మండల యువజన ,విద్యార్థి విభాగ సభ్యులతో , నాయకులతో , కార్యకర్తల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం సమీపంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డేపల్లి రమేష్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో డీఎస్సీ వ్యవహారంలో చోటుచేసుకున్న అవకతవకలపై విద్యా శాఖ మంత్రి బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నపత్రాలను అప్లోడ్ చేసిన సిబ్బంది పరీక్షకు హాజరై మెరిట్ లో ముందుకు రావడం అనేక అనుమానాలకు దారి తీస్తుందన్నారు. ఎన్నో అనుమానాలతో జరిగిన డీఎస్సీ పరీక్షను రద్దు చేసి మళ్ళీ పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు . అదేవిధంగా బకాయిలో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ లను తక్షణమే చెల్లించాలని , ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో ఎంతోమంది విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉద్యోగాలు లేక అవస్తలు పడుతున్న నిరుద్యోగులకు అండగా ఉంటాం అని ప్రగల్భాలు పలికి యువతను కూటమి ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందన్నారు. నిరుద్యోగ యువతకు అందిస్తామని చెప్పిన నిరుద్యోగ భృతిని తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కరిమి రాజేశ్వర రావు,సరుబుజ్జిలి ఎంపీటీసీ ప్రతినిధి సురవరపు నాగేశ్వరరావు, ఖండాపు గోవింద రావు, బెవర మల్లేశ్వరరావు, కింజరాపు సురేష్ , రావడ రవి , పొడుగు శ్రీనివాసరావు గురుగుబెల్లి శ్రీనివాసరావు ,దుంపల శ్యామ్ కుమార్,బొడ్డేపల్లి విశ్వేశ్వరరావు, సిల్లా మల్లికార్జున రావు, మొండేటి కూర్మ రావు, మామిడి కిరణ్ కుమార్, హేమంత్ కుమార్,దన్నన అజయ్ కుమార్, సూర భాను, బొడ్డేపల్లి మన్మధ రావు, బమ్మిడి రాము, తమ్మినేని వెంకటరావు,మామిడి రమేష్ కుమార్, కూన రామకృష్ణ, పొదిలపు తిరుపతి రావు,బొడ్డేపల్లి వెంకటరమణ మూర్తి, చల్ల సింహాచలం, బూర గోపాల్ రావు, తమ్మినేని వెంకటరావు, వెలమల విష్ణు మూర్తి, నవీరి శ్రీను, నవీరి సంగమేశ్వరరావు,ముచుపల్లి నర్సింహమూర్తి, సంపతిరావు రామ రావు, సవాలపురపు లక్ష్మణరావు,పందిరిపల్లి ఉత్తమ్ కుమార్, బొడ్డేపల్లి రవికుమార్, కూసుమంచి శ్యాంప్రసాద్, గురుగుబెల్లి అప్పలనాయుడు, సత్యనారాయణ, ఇప్పిలి శ్రీనివాసరావు, దీపాల కిరణ్ కుమార్, కూటికుప్పల సన్యాసిరావు, బగ్గు కుమార్, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు .

## స్వాతంత్రం దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ అధికారులను ఆహ్వానించిన మహనీయుల సంస్కరణ వేదిక కమిటీ సభ్యులు




**గుంతకల్లు ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** న్యూ స్వచ్ఛంద సేవా సంస్థ, మహనీయుల సంస్కరణ వేదిక కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 15న పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లా వద్ద నిర్వహించే స్వా తంత్రం దినోత్సవ మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరుకావాల ని డి.ఎస్.పి శ్రీనివాసులు కు, అలాగే తాసిల్దార్ రమాదేవికి, మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవికి, వన్ టౌన్ సిఐ మనోహర్ కు మటి సభ్యులు గురువారం ఆహ్వాన పత్రికలను అందజేసి ఆహ్వానించారు. మహనీయుల సంస్కరణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు స్టాండ్లీ బాబు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు గుజిరి మహమ్మద్ ఖాజా, కార్యదర్శి ఫజ్లు రహిమాన్, అంజుమన్ కమిటీ కే. వలి భాష, మిమిక్రీ కళాకారుడు కే.లింగమూర్తి, సోషల్ వర్కర్ యండి రఫిక్, గోల్డ్ షాప్ గులాం, డాక్టర్ శివానంద, షేక్షావలి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ చారిటబుల్ ట్రస్ట్‌లో నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**గుంతకల్లు ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** గురువారం నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాధారణ సమావేశంలో నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ వారు ఇప్పటివరకు నిర్వహించిన ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమా లను సమీక్షించారు. రాబో యే రోజుల్లో మరింత విస్తృతంగా సేవలను ప్రజలకు అందించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. నూతనం గా ఎన్నికైన కమిటీ సభ్యులు సేవాభావంతో, పారదర్శకతతో ట్రస్ట్ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య అవగాహన కార్యక్ర మాలు, రక్తపరీక్షల శిబిరా లు, నిరుపేదలకు ఉచిత మందుల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని నిర్ణయించారు. ట్రస్ట్ అభివృద్ధికి దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తు లు, ప్రజాప్రతినిధులు మరియు అన్ని వర్గాల ప్రజలు తమ సహకారాన్ని అందించాలని ట్రస్ట్ కమిటీ సభ్యులకు తెలియజేశారు. నారాయణ చారిటబుల్ ట్రస్ట్ గుంతకల్, అనంతపురం జిల్లా ఆర్ నారాయణ నాయక్, అధ్యక్షులుగా రిటైర్డ్ తాసిల్దార్ జీఎం చలపతి, గౌరవ అధ్యక్షులు డాక్టర్ కృష్ణా నాయక్, ప్రధాన కార్యదర్శి ఎస్ నాగరాజు నాయక్, కోశాధికారి గుర్రం సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు ఎన్. శంకర్ నాయక్ ఎన్నుకున్నారు.

## హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ క్లౌడ్

**న్యూఢిల్లీ :** టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్.. దేశంలో తమ నాల్గో క్లౌడ్ రీజియన్‌ను హైదరాబాద్‌లో అందుబాటులోకి తెచ్చినట్టు గురువారం ప్రకటించింది. దీంతో నగరం నుంచి వీలైన మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సేవలు, వర్క్‌లోడ్‌లను నడిపించడానికి ఇక కస్టమర్లకు అవకాశం లభించిందని పేర్కొన్నది.ఇప్పటికే కంపెనీకి పుణె, చెన్నై, ముంబైలు క్లౌడ్ రీజియన్‌లుగా ఉన్నాయి. దీంతో ఇప్పుడు వీటికి హైదరాబాద్ తోడైంది.కాగా, భారత్‌లో 20.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులను పెట్టేందుకు సిద్ధమైన మైక్రోసాఫ్ట్.. అందులో భాగంగానే ఈ క్లౌడ్ రీజియన్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది.

# టీడీపీలోకి భారీగా చేరికలు...!





**ఆలూరు/హోళగుంద, ఆగస్టు 06, ప్రజా జ్యోతి న్యూస్** ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రోజురోజుకూ మరింత బలోపేతమవుతోంది. టీడీపీ ఆలూరు ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గంలో భారీ చేరికలు చోటుచేసుకున్నాయి.మండల పరిధిలోని మొలగవల్లి మరియు మొలగవల్లి కొట్టాల గ్రామాలకు చెందిన దాదాపు 40 కుటుంబాలు వైయస్సార్‌సీపీని వీడి, తెలుగుదేశం పార్టీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి టిడిపి పార్టీలో చేరిన వారికి పసుపు కండువాలు కప్పి, పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ... వైఎస్సార్‌సీపీ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా,టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి ప్రజలు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజనరితో రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ విధానాలతో టీడీపీ పార్టీకి రోజు రోజుకు ప్రజాధరణ పెరుగుతుందన్నారు.పార్టీలో చేరిన కుటుంబాలకు మరియు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు వైకుంఠం జ్యోతి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగ్గవరంలో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

తల్లిపాల ప్రాధాన్యంపై తల్లులకు అవగాహన
మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచన
తల్లిపాలే బిడ్డకు ఉత్తమ ఆహారం, ఉత్తమ రక్షణ అని అవగాహన
ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచార కార్యక్రమాలు







**కూనవరం, ఆగస్టు 6: ప్రజా జ్యోతి** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆగస్టు 1 నుంచి 7 వరకు పోలవరం జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు కూనవరం పరిధిలో వివిధ ప్రాంతాల్లో అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం కూనవరం సెక్టరు పరిధిలోని జగ్గవరం గ్రామంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ప్రాజెక్టు అధికారి వి. మల్లిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. మొదటి ఆరు నెలలు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తల్లిపాలే శిశువుకు ఆహారం, తల్లిపాలే నీరని, తల్లిపాలు బిడ్డకు ఉత్తమ పోషకాహారమని, శిశువు కోరినప్పుడల్లా పగలు--రాత్రి తల్లిపాలు ఇవ్వాలని, ఆరు నెలలు పూర్తయిన తరువాత తల్లిపాలతో పాటు పోషకాహారం అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్టరు సూపర్వైజర్ ఏ. నయోమి రాణి, మహిళా పోలీసు సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా తల్లిపాల ప్రాధాన్యంపై మహిళల్లో అవగాహన పెంపొందించారు.

# ఆలూరు అభివృద్ధికి మైలురాయి





## వేదవతి ప్రాజెక్ట్‌ను పరిశీలించిన టిడిపి ఇంఛార్జ్ జ్యోతి, కలెక్టర్ సిరి

**ఆలూరు/హోళగుంద, ఆగస్టు 06, ప్రజా జ్యోతి న్యూస్ –** ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధియే లక్ష్యంగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా ప్రాంతీయ సాగు, తాగునీటి ఎద్దడిని తీర్చే కీలకమైన వేదవతి ప్రాజెక్ట్‌ను ఆలూరు టిడిపి ఇంఛార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి, కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి, సంబంధిత అధికారులు గురువారం నాడు సందర్శించి క్షేత్రస్థాయిలో విస్తృత పరిశీలన జరిపారు.ప్రాజెక్టు నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో మాట్లాడిన కలెక్టర్, జ్యోతి పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖాధికారులతో ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ ప్రణాళికలపై ప్రత్యేకంగా చర్చించారు.ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ... ఆలూరు ప్రాంతాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే తమ ధ్యేయమని, వేదవతి ప్రాజెక్ట్ పూర్తయితే నియోజకవర్గంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో సంబంధిత ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో సెల్ టవర్ కలకలం

**పనులు అడ్డుకున్న ఈబీసీ కాలనీవాసులు!**

**జనావాసాల మధ్య నిర్మాణం వద్దు.. ఆరోగ్యాలు పాడవుతాయంటూ స్థానికుల ఆందోళన**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు ఈబీసీ కాలనీలో ప్రతిపాదిత ఎయిర్‌టెల్ సెల్ టవర్ నిర్మాణం తీవ్ర వివాదానికి దారితీసింది. నిత్యం జనసాంద్రతతో ఉండే కాలనీ మధ్యలో టవర్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. గురువారం కాలనీలోని అంజూరి వారి షాపు భవనం పైభాగంలో సెల్ టవర్ ఏర్పాటుకు సంబంధించిన బోరు తవ్వకాల పనులు ప్రారంభం కావడంతో వివాదం ముదిరింది.

## రహస్యంగా పనులా? నిలదీసిన స్థానికులు

భవనంపై తవ్వకం పనులు జరుగుతుండటాన్ని గమనించిన కాలనీవాసులు తక్షణమే అక్కడికి చేరుకుని పనులను అడ్డుకున్నారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని నిలదీయగా, తాము ఎయిర్‌టెల్ సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్నామని, అందుకు తమ వద్ద అన్ని అనుమతులూ ఉన్నాయని సమాధానమిచ్చారు. అయితే, ఆ అనుమతులకు సంబంధించిన పత్రాలను గానీ, పూర్తి వివరాలను గానీ చూపించకపోవడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా, ఎవరి అభిప్రాయాలూ తీసుకోకుండా ఇలా రహస్యంగా పనులు ప్రారంభించడం వెనుక అంతర్యమేమిటని ప్రశ్నించారు.జనావాసాల మధ్య, ముఖ్యంగా ఇళ్లు దట్టంగా ఉన్న ప్రాంతంలో సెల్ టవర్ నిర్మించడం వల్ల వెలువడే రేడియేషన్ కారణంగా తీవ్ర నష్టం వాటిల్లుతుందని కాలనీవాసులు భయపడుతున్నారు. కాలనీలో ఉన్న చిన్నారులు, గర్భిణీలు, వృద్ధులు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి ఆరోగ్యంపై ఈ టవర్ ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి లాభాల కోసం చూస్తే ఊరుకునేది లేదని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇక్కడ టవర్ నిర్మాణాన్ని అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ టవర్ ఏర్పాటుకు సంబంధించి స్థానిక మున్సిపాలిటీ, టెలికాం శాఖ, ఇతర ప్రభుత్వ విభాగాల నుంచి నిజంగానే అనుమతులు లభించాయా? లేదా? అనే విషయంపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకవేళ అనుమతులు ఉంటే వాటిని బహిరంగంగా ప్రజల ముందు ఉంచాలన్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ప్రస్తుతానికి టవర్ పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయి.స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తక్షణమే ఈ విషయమై జోక్యం చేసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. అనుమతులు, భద్రతా ప్రమాణాలపై పూర్తి స్పష్టత వచ్చే వరకు ప్రజల సందేహాలు నివృత్తి అయ్యేంత వరకు సెల్ టవర్ నిర్మాణాన్ని ఒక్క అడుగు కూడా ముందుకు సాగనివ్వబోమని స్థానికులు చెప్పారు.



## అనాథ వృద్ధులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**హోళగుంద,ఆగస్టు 06,ప్రజా జ్యోతి న్యూస్ –** మండల కేంద్రంలోని అనాథలకు, వృద్ధులకు, వికలాంగులకు స్వామి వివేకానంద ట్రస్ట్ ఆదోని,భారత్ యూత్ అసోసియేషన్ హోళగుంద సభ్యులు 55 వ నెల అనాధ వృద్ధ మహిళలకు,వికలాంగులకు, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబమైన హోటల్ ఈరన్న,ఎర్రమ్మ దంపతులకు మార్లమడికి గ్రామానికి చెందిన వృద్ధురాలు రాధమ్మ, గ్రామానికి సేవలందిస్తున్న గుర్కా నిరుపేద కుటుంబానికి శనివారం నిత్యవసర సరుకులు అందజేశారు.గత 55 నెలల నుండి అర్హులైన నిరుపేద వికలాంగులను, అనాధలను, వృద్ధులను గుర్తించి సేవ సహాయక కార్యక్రమాలు,ప్రతి నెల నిత్యవసర సరుకులను ప్రతి ఒక్కరి సహకారంతో అందజేస్తున్నామని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు, అనాధ వృద్ధ మహిళలకు గత 55 నెలలుగా క్రమం తప్పకుండా ప్రతినెలా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం హర్షనీయమని,స్వామి వివేకానంద ట్రస్ట్, భారత్ యూత్ అసోసియేషన్ సభ్యులను మండల ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## కూనవరం రైతులకు శుభవార్త.. కోతులగుట్ట సొసైటీలో 27 టన్నుల ఎరువులు సిద్ధం

వ్యవసాయ అధికారి దేవి రైతులకు ఎరువుల కొరత ఉండదు





**కూనవరం, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** కూనవరం మండల రైతులకు ఎరువుల కొరత లేకుండా వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టింది. కోతులగుట్ట సొసైటీలో 27 టన్నుల యూరియా, డీఏపీ ఎరువులు అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారి సి.హెచ్. దేవి తెలిపారు. రైతులు ఏపీ ఏఐఐ ఎంఎస్ ఆన్‌లైన్ విధానం ద్వారా ఎరువులు పొందవచ్చన్నారు.మరణించిన రైతుల భూములను సాగు చేస్తున్న వారసులు తమ వివరాలను రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకుని ఎరువులు పొందవచ్చని తెలిపారు. అలాగే పోలవరం ప్రాజెక్టు భూముల్లో సాగు చేస్తున్న రైతులకు కూడా పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్‌తో నమోదు చేసుకుని ఎరువులు అందజేస్తామని పేర్కొన్నారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ తప్పనిసరిగా తీసుకురావాలని, ఓటీపీ లేదా బయోమెట్రిక్ ద్వారా ధృవీకరణ అనంతరం ఎరువులు పంపిణీ చేస్తామని వివరించారు.అదేవిధంగా, ఆగస్టు 7 నుంచి "రైతన్న మీ కోసం" కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. వ్యవసాయ, పశుసంవర్ధక, ప్రకృతి వ్యవసాయ శాఖల అధికారులు గ్రామాల్లో పర్యటించి ఎల్‌నినో ప్రభావం, పంటల నిర్వహణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించనున్నారు.

## తాటిపర్తిలో ఉచిత పశువైద్య శిబిరం





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి )** తాటిపర్తి గ్రామంలో బుధ వారం ఉచిత పశువైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ శిబిరాన్ని ఏఎంసీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్, పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ మనోజ్‌కుమార్ సంయుక్తంగా ప్రారంభించారు.శిబిరంలో భాగంగా పశువులకు రకరకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. చూడి పరీక్షలు, పేడ పరీక్షలు చేసి ఉచితంగా మందులు, మినరల్ మిక్చర్ ప్యాకెట్లు, జలగమందులను పంపిణీ చేశారు. అలాగే పశువులకు సకాలంలో టీకాలు వేశారు. తిరిగి (గర్భధారణ సమస్యలున్న) పశువులను ప్రత్యేకంగా పరిశీలించి, వాటికి అవసరమైన మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు ఏడీ డాక్టర్ రవి కిరణ్, పశువైద్యులు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది మరియు గోపాల్ మిత్రలు పాల్గొని పశుగ్రాస రక్షణ, పశువుల ఆరోగ్యంపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కనకమహాలక్ష్మి, దాట్ల సూర్యనారాయణ, సామనీడీ అప్పారావు, చిట్టూరి సుబ్బారావు, ఊటా నానిబాబు, పెంకే జగదీష్, వెన్నా జగదీష్, గంజి గోవిందరాజు, కేతిరెడ్డి గౌరీ నాగలక్ష్మి, రామిశెట్టి సూరిబాబు, కారపురెడ్డి వెంకటేష్, కొండపల్లి శివ, మొగిలి అప్పారావు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పోలవరం జిల్లా వ్యాప్తంగా ఏజెన్సీ బంద్‌ను విజయవంతం చేయాలి





**ఆదివాసి గిరిజన సంఘం నాయకులు తెల్లం తమ్మయ్య**

**కూనవరం ఆగస్టు 6, ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా కూనవరం మండలంలోని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు తెల్లం తమ్మయ్య మాట్లాడుతూ, పోలవరం జిల్లా వ్యాప్తంగా అన్ని అఖిలపక్ష ఆదివాసి సంఘాలు, ప్రజా సంఘాలు, యువజన సంఘాలు ఐక్యంగా ఆగస్టు 8న నిర్వహిస్తున్న ఏజెన్సీ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల భూములను రక్షించే 1/70 చట్టంపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టేందుకు అన్ని ఆదివాసి సంఘాలు ఒక్కటిగా ఉద్యమిస్తున్నాయని తెలిపారు. ఆదివాసుల రాజ్యాంగబద్ధ హక్కులు, చట్టాల పరిరక్షణ కోసం ప్రతి ఆదివాసి ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అలాగే, జీవో నెం. 3 అమలులో లేకపోవడం వల్ల ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి యువతకు లభించాల్సిన అనేక ఉద్యోగ అవకాశాలు కోల్పోయారని, ఫలితంగా వేలాది మంది యువతీ యువకులు నిరుద్యోగులుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసుల విద్యా, ఉద్యోగ హక్కులను కాపాడే విధంగా జీవో నెం. 3ను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆగస్టు 8న జరిగే ఏజెన్సీ బంద్‌కు ప్రతి గ్రామం నుంచి వందలాది మంది ఆదివాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే పోలవరం జిల్లా వ్యాప్తంగా ప్రజలు, వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు స్వచ్ఛందంగా సహకరించి ఏజెన్సీ బంద్‌ను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గుండం బాబురావు, బొగ్గ రామారావు, బొగ్గ సుబ్బయ్య తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దివ్యాంగుడికి అండగా కూనవరం జనసేన

**రూ.6,100 నగదు, 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ**

**పైడిగూడెం గ్రామానికి చెందిన బత్తుల కొమరయ్యకు జనసేన నాయకుల ఆర్థిక సహాయం**

**పెన్షన్, వీల్‌చైర్ వాహనం మంజూరుకు కృషి చేస్తామని హామీ జనసైనికుల సహకారానికి నాయకుల కృతజ్ఞతలు**

**కూనవరం, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం పైడిగూడెం గ్రామానికి చెందిన దివ్యాంగుడు బత్తుల కొమరయ్య (38)కు కూనవరం జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు ఆర్థిక సహాయం అందించారు.కాలికి మేకు గుచ్చుకోవడంతో మోకాలి పైభాగం వరకు కాలు తొలగించాల్సి రావడంతో కొమరయ్య జీవనోపాధి కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన నాయకులు, జనసైనికులు కలిసి రూ.6,100 నగదు, 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను అందజేసి అండగా నిలిచారు.ఐదేళ్లుగా దివ్యాం గుడిగా ఉన్నప్పటికీ ఇప్పటికీ పెన్షన్ మంజూరు కాకపోవడం బాధాకరమని పేర్కొన్న జనసేన నాయకులు, పెన్షన్లు ప్రారంభమైన వెంటనే కొమరయ్యకు త్వరితగతిన పెన్షన్ వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వంతో మాట్లాడి వీల్‌చైర్ వాహనం కూడా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదర్శాలను అనుసరిస్తూ కష్టాల్లో ఉన్న



పేదలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని నాయకులు పేర్కొన్నారు. సహృదయంతో స్పందించి సహాయం చేసిన ప్రతి జనసైనికుడికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు దాసరి నరేంద్ర కుమార్, బండారు సాంబశివరావు, బుడుగుల బద్రి, మల్లంపల్లి హేమంత్‌తో పాటు జనసైనికులు వాసు, కృష్ణార్జునరావు, శ్రీరామ్, సాయి, అప్పన్న, దీపక్, వెంకటేష్, అశోక్, విజయ్, పవన్, మౌళి, పండు, వంశీ, రాంబాబు, చిన్ని, వెంకన్న, వివేక్, సంతోష్, బాబీ, వీర మహిళ జయ




తదితరులు పాల్గొన్నారు.

# అవస్థల మధ్యే అంత్యక్రియలు

- సరైన సదుపాయాలు లేక స్మశాన వాటికకు వెళ్లేందుకు ఇబ్బందులు
- అవస్థలు మధ్యే కొనసాగుతున్న దహనసంస్కారాలు
- విషయాన్ని ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ దృష్టికి తీసుకువచ్చిన పలువురు
- సానుకూలంగా స్పందించి జేసీబీ తో పరిశుభ్రం చేయిస్తున్న స్వామీజీ




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** సాక్షాత్తు రుద్రుడు కొలువై ఉంటాడని విశ్వసించే పవిత్ర స్థలం స్మశానం అటువంటి స్మశాన వాటికలు ఆక్రమణలకు గురి కావడమే కాకుండా , సరైన సౌకర్యాలు లేకపోవడంతో స్థానికులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. పొందూరు మండల కేంద్రంలో ఉన్న శ్మశాన వాటిక సరిగ్గా లేకపోవడంతో స్థానికులకు అవస్థలు తప్పడం లేదు. అవస్థల మద్యే దహన సంస్కారాలను కొనసాగిస్తున్నారు. ఈ విషయాన్ని ఏపి సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద దృష్టికి పలువురు తీసుకువచ్చారు. అంత్యక్రియలకు వచ్చే కుటుంబ సభ్యులు పార్థీవ దేహాన్ని దహన సంస్కారాలకు తీసుకువెళ్లే సమయంలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోవడం, చెత్తా చెదారం పేరుకుపోయి ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ఆయన తక్షణమే స్పందించి తన సొంత నిధులతో జేసీబీ సహాయంతో పిచ్చిమొక్కలు,మట్టి దిబ్బలు ,ముళ్ళ కంపలు తొలగించి ,మరమ్మత్తులు చేయించారు. కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి పైన మాత్రమే కాకుండా శ్మశాన వాటికలపై కూడా దృష్టి సారించాలని ఈ సందర్భంగా స్వామీజీ కోరారు. ప్రతీ మనిషి జీవిత ప్రయాణంలో చివరి మజిలీ అయిన రుద్ర భూమి ప్రశాంతంగా పరిశుభ్రంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు



కూడా తమ సహకారం అందజేసి స్మశాన వాటికల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి శివకుమార్ పి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం పొందిన బళ్లారి రూరల్ ఎమ్మెల్యే బి. నాగేంద్రకి శుభాకాంక్షలు తెలిపిన గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరులు, కర్ణాటక రాష్ట్ర బళ్లారి రూరల్ ఎమ్మెల్యే బి. నాగేంద్ర కర్ణాటక రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రిగా స్థానం పొందిన సందర్భంగా గురువారం ఎర్రి తాత జీవ సమాధి దేవాలయంలో ఆయనను గుంతకల్లు మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలమాలతో ఘనం గా సత్కరించి హృదయపూ ర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బి. నాగేంద్ర నూతన బాధ్యతల్లో విజయవం తంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని అభినందనలు తెలియజే శారు.

## లక్ష్మీపురం పంచాయతీ సమస్యల పరిష్కారానికి సీపీఐ వినతిపత్రం

**రహదారులు, తాగునీరు, మౌలిక సదుపాయాల కల్పనకు డిమాండ్**

**సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిక**



లక్ష్మీపురం పంచాయతీ సమస్యల పరిష్కారానికి సంబంధించి లక్ష్మీపురం పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

**ఎటపాక, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):**లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న పలు ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నాయకులు గురువారం లక్ష్మీపురం సచివాలయంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శి సోడే నాగేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ, గ్రామాల్లో దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. అలాగే విద్యుత్ సరఫరా, డ్రైనేజీ వ్యవస్థలో ఉన్న సమస్యలను పరిష్కరించి గ్రామాల అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం కొనసాగిస్తే ప్రజలను సమీకరించి దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు వాసం రాము, నాగరాజు, బ్రహ్మం, యేసులు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైకాపా కుట్రలు

**ఉరుకుందా ఈరన్న స్వామి ఆలయ పాలక మండలి సభ్యులు**

**గుమ్మరాల సుధాకర్ ఘాటు వ్యాఖ్యలు**



**హోళగుంద, ఆగస్టు 06 ప్రజా జ్యోతి న్యూస్ –** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, కూటమి హయాంలో జరుగుతున్న ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వైకాపా నాయకులు సమాజంలో అశాంతిని సృష్టించేందుకు యత్నిస్తున్నారని ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ పాలక మండలి సభ్యులు గుమ్మరాల సుధాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైకాపా తీరుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. దళితులపై కక్ష సాధింపు చర్యలు వైకాపా నాయకులకు తగవనీ,గతంలోనూ, ఇప్పుడు కూడా దళిత వర్గాలపై వైకాపా నాయకులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని సుధాకర్ విమర్శించారు. అధికారంలో ఉన్న సమయంలో మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్‌ను మానసికంగా హింసించి ప్రాణాలు తీశారని, దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని దారుణంగా హత్య చేసి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఘోరాలు వైకాపా పాలనలోనే జరిగాయని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా అర్ధరాత్రి సమయంలో దళితుల ఇళ్లపై పడి దౌర్జన్యాలు చేస్తూ, గృహ పరికరాలను ధ్వంసం చేస్తూ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు.

**రెండేళ్లలోనే ఊహించని అభివృద్ధి**

గత 25 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ఆలూరు నియోజకవర్గం గత రెండేళ్ల కూటమి పాలనలోనే ఊహించని స్థాయిలో అభివృద్ధి చెందిందని సుధాకర్ తెలిపారు. నియోజకవర్గంతో పాటు రాష్ట్రం కూడా అభివృద్ధిలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. రాజకీయాలు అంటే ప్రజలకు సేవ చేయడానికే తప్ప, రౌడీయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడానికి కాదని అన్నారు. గతంలో ఇటువంటి అరాచకాలకు పాల్పడిన వారు కాలగర్భంలో కలిసిపోయారని హెచ్చరించారు.వైకాపా అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రయోజనాలను, ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా పక్కనపెట్టి కేవలం తమపై ఉన్న అక్రమ కేసుల నుంచి తప్పించుకోవడానికే సమయాన్ని వెచ్చించారని సుధాకర్ విమర్శించారు. ప్రజల కోసం ఆనాడు చేసింది ఏమీ లేకపోవడంతో,ఇప్పుడు జరుగుతున్న పారదర్శకమైన అభివృద్ధిని చూసి ప్రజలు వైకాపాను పూర్తిగా మరిచిపోతారనే భయంతోనే అప్పుడప్పుడు వచ్చి గొడవలు సృష్టిస్తున్నారని అన్నారు.ఎన్ని కుట్రలు చేసినా,ఎంత తలకిందులుగా తపస్సు చేసినా ప్రజలు మళ్లీ వైకాపా నాయకులను నమ్మే పరిస్థితి లేరని స్పష్టం చేశారు.

## బహుజనులపై జరుగుతున్న అక్రమాలను అడ్డుకునేందుకు ఐక్యపోరాటాలు అవసరం

**బి సి వై పార్టీ జిల్లా అధ్యక్షుడు అర్జున్**




**హోళగుంద, ఆగస్టు 06, ప్రజా జ్యోతి న్యూస్ –** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి మరియు మైనారిటీ వర్గాలపై ప్రతినిత్యం జరుగుతున్న దౌర్జన్యాలు, అక్రమాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు బహుజన వర్గాలన్నీ పార్టీలకతీతంగా ఏకమై పోరాడాలని బిసివై పార్టీ మరియు ఏపీవిబిఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎల్లార్తి అర్జున్ వాల్మీకి పిలుపునిచ్చారు.?కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో "సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ" అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు క్రాంతి నాయుడు ఆహ్వానం మేరకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.?సమావేశంలో అర్జున్ వాల్మీకి మాట్లాడుతూ బీసీల అభివృద్ధి మరియు సంక్షేమం కోసం 5 ప్రధాన అంశాలపై బిసివై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ ఆమరణ నిరాహార దీక్ష చేపడితే,వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకుండా నిర్లక్ష్యం వహించడం వెన్నుపోటు పొడవడమేనని మండిపడ్డారు.

**వాల్మీకి/బోయలను ఎస్ టి లో చేర్చాలి:**

ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం వాల్మీకి/బోయ వర్గాలను ఎస్టీ జాబితాలో చేర్చుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా, కాలయాపన చేస్తూ మోసం చేస్తోందని విమర్శించారు.?ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ బహుజన, ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## పామిడి లో జోరుగా ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా పామిడి పట్టణంలోని 8వ వార్డులో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కె. ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి స్థానిక ప్రజలను కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలుగుదేశం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో 8వ వార్డు అధ్యక్షుడు కె. వెంకటేష్, గంప మల్లయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు డి. నిరంజన్ కుమార్, మహబూబ్ బాషా, బాషా, మాజీ మైనారిటీ అధ్యక్షుడు కె. హుసేన్ పీరా తదితరులు పాల్గొని ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.

## దివ్యాంగులకు పదివేల రూపాయలు విరాళం ఇచ్చి పెద్ద మనసు చాటుకున్న దొడ్డప్ప మేస్త్రి



**గుంతకల్లు ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** దివ్యాంగుల హక్కుల పోరాట సాధన సమితి వివిధ రకాలైనటు వంటి సేవలు చేస్తున్న దొడ్డప్ప మేస్త్రి దివ్యాంగుల సాధన సమితికి పదివేల రూపాయలు విరాళం అందించారు. రాబోయే రోజుల్లో కూడా నా సహాయం ఉంటుందని, దివ్యాంగులు అన్ని రంగాలలో ఎదగాలని దొడ్డప్పమేస్త్రి దివ్యాంగులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల పోరాట సాధన సమితి అధ్యక్షురాలు పద్మ, శోభ, సురేంద్ర, బళ్లారి జఫ్రూల ఖాన్, మహమ్మద్ గౌస్, నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలి.

**బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి.**




**పోడూరు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.ఆగస్టు 8.** భారతీయ జనతా పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి పోడూరు మండల నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పోడూరు మండలం కవిటంలో బిజెపి పార్టీ కార్యాలయం వద్ద గురువారం జరిగిన మండల బిజెపి సమావేశంలో శ్రీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ శ్రేణులు ప్రజలతో మమేకం కావాలన్నారు. మండల బిజెపి కమిటీ కార్యవర్గం లో ఉన్న ఖాళీలను బిజెపి మండల కమిటీ అధ్యక్షులు భర్తీ చెయ్యాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన మండలా బిజెపి అధ్యక్షులు చింతపల్లి రమేష్ శెట్టి మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఆదేశానుసారం బిజెపి పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను మండలంలో చేపడుతున్నామన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను కూటమి నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తున్నామన్నారు ఈ సమావేశంలో మండల బీజేపీ ఇన్చార్జ్ జక్కంపూడి కుమార్ మండల బిజెపి నాయకులు కుచ్చర్లపాటి భారతి చెల్లబోయిన నాగ మురళి జె ప్రసాద్ రెడ్డి ఏం పెద్దిరాజు ఏ మహేష్ కొండేటి సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి

**-ముదునూరి**

**--మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్**

**--తణుకు,పాలకొల్లులో వైసీపీ ఆధ్వర్యంలో ఏపీ జెన్**

**-జీ వార్ రిలే నిరాహార దీక్షలు**




**పశ్చిమగోదావరి జిల్లా ఆగస్టు 6 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** డీఎస్సీ అక్రమాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని అక్రమాలకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు డిమాండ్ చేశారు.విద్యా దీవెన,వసతి దీవెన బకాయిలను తక్షణమే చెల్లించాలని, నిరుద్యోగ భృతిని అమలు చేయాలని కోరుతూ వైసీపీ ఆధ్వర్యంలో తణుకు,పాలకొల్లు నియోజకవర్గాల్లో ఏపీ జెన్-జీ వార్ రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు.తణుకులో మాజీ మంత్రి,నియోజకవర్గ ఇన్‌చార్జ్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయం వద్ద,పాలకొల్లులో నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల హరి గోపాల్ (గోపి) ఆదేశాల మేరకు గాంధీ బొమ్మ సెంటర్‌లో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముదునూరి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ డీఎస్సీకి సంబంధించిన అక్రమాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులు,నిరుద్యోగుల భవిష్యత్తుతో ముడిపడిన డీఎస్సీ వంటి నియామక ప్రక్రియలో అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా విచారణ జరపాల్సిన అవసరం ఉందన్నారు.అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై జెన్-జీ తరానికి స్పష్టమైన అవగాహన ఉందని,విద్య,ఉద్యోగాలతో పాటు రాజకీయ అంశాలను కూడా నిశితంగా గమనిస్తున్నారని మురళీకృష్ణం రాజు పేర్కొన్నారు. ప్రజలు ప్రశ్నిస్తే వారిపై ముద్రలు వేయడం కాకుండా వారి సమస్యలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా పార్టీ అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు,తణుకు నియోజకవర్గ పరిశీలకుడు కొట్టు నాగు,వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

**– జిల్లా టి. ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణ రావు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని జిల్లా టి. ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణ రావు అన్నారు. పొందూరు మండలం కేశవదాసుపురంలో ,కోటిపల్లి ,మజ్జిల పేట గ్రామాల్లో కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన విజయాలు, ఎమ్మెల్యే ,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పారదర్శక పాలన సాగిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు ఎన్నికల్లో ఇచ్చిన ఒక్కొక్క హామీని నెరవేరుస్తూ ప్రజల మన్నలను పొందుతుందన్నారు. అభివృద్ధి , సంక్షేమాన్ని సమపాళ్లలో అందిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుందన్నారు. అదే విధంగా రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గం లో ఉన్న ప్రతీ గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తూ గ్రామాల రూపురేఖలను మారుస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జనక చక్రవర్తి బూత్ కమిటీ కన్వీనర్ బూత్ లెవెల్ ఏజెంట్స్ పైడి రమణ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం సిపిఐ



**పెద్దకడబూరు ఆగస్టు 6 ( ప్రజా జ్యోతి )** ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ ఆఫీసు నుండి బయలుదేరి అంబేద్కర్ సర్కిల్ వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులుఎఐటి తాలూకా అధ్యక్షుడు జాఫర్ పటేల్ మాట్లాడుతూ పెద్ద కడుబూర్ మండల పరిధిలో ఉన్నటువంటి సమస్యలపై పెద్దకడబురు మండల పరిధిలో ఉన్న సమస్యలను ప్రజలకు తెలియజేస్తూ కుడి కాలువ పనులు పూర్తి చేయాలని పెద్దకడబూరు నుండి బెచ్చిగేరి బైపాస్ వరకు రోడ్లు మరమ్మతలు త్వరగా పూర్తి చేయాలని అలాగే కల్లుకుంట బైపాస్ రోడ్డు సిసి రోడ్ వేయాలని డ్రైనేజీలు వీధిలైట్లు సమస్యలు పరిష్కరించాలని అలాగే ఎస్సీ కాలనీ లో అంబేద్కర్ సర్కిల్ నందు గుంతల బడిన రోడ్డును సీసీ రోడ్డు వేయాలని ఆడబిడ్డ నిధి కింద 1500 రూపాయలు ఇవ్వాలని నిరుద్యోగ భృతి కింద 3000 రూపాయలు ఇవ్వాలని బ్యాంకులో తీసుకున్నారా అప్పులు రెండు లక్షల వరకు మాఫీ చేయాలని 50 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్ అందాలని పాదయాత్ర ద్వారా ప్రతి ఏరియా తిరుగుతూ ప్రజలకు తెలియజేస్తూ ఎలక్షన్లో ఇచ్చిన హామీలను వెంటనే కూటమి ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని సిపిఐ పార్టీ గా వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ సహాయ కార్యదర్శిలు కుమ్మరి చంద్ర తిక్కన్న నాగరాజు అంజి రాజు రమేష్ తిక్కోడు కడబురి దస్తగిరి ఆంజనేయ బొడ్డన్నా తదితరులు పాల్గొన్నారు

# 1/70ఆదివాసీ చట్టాలను పగడ్బందీ అమల చేయాలి!..




**జీవో నెంబర్3పై మాట నిలబెట్టుకోవాలి!..**

**లేకుంటే ఉద్యమం తప్పదు!..**

**ఈనెల8న జరిగే మన్యం బంద్ జయప్రదం చేయండి!..**


**ఆదివాసిసంఘాల ఐక్య పిలుపు!..**

**వి.ఆర్.పురం,ఆగస్టు6(ప్రజాజ్యోతి ప్రతినిధి)**1/70 చట్టాన్ని పగడ్బందీగా అమలుచేస్తూ,100% ఉద్యోగ నియామకాలు, ఏజెన్సీ ప్రాంతంలో భర్తీ చేయాలని,జీ.వో 3 పునరుద్ధరణ కోసం,హామీ నిలబెట్టుకోవాలని,ఐక్యఆదివాసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని ఆదివాసీ నాయకులు వివరించారు. గురువారం,మండలంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో జరిగే,ఈనెల 8వ తేదీన మన్యం బంద్ ను అలాగే 9వ తేదిన జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయాలని గ్రామ గ్రామానప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి జీ.వో నెంబర్3, పునరుద్ధరణ కోసం హామీని నిలబెట్టుకోవాలని తక్షణమే కమిటీలు పెట్టి కాలయా పన చేయకుండా ఉద్యోగ నియామక చట్టంచేసి100% ఉద్యోగాలు ఏజెన్సీ ప్రాంతంలో భర్తీచేయాలనేసి డిమాండ్ చేశారు.అలాగే 1/70 చట్టం పై సుప్రీం కోర్టులో వెంటనే రిట్ పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంతక్షణమే స్పందించి గిరిజనులకి న్యాయం చేసే విధంగా ప్రయత్నం చేయాలని, లేనిపక్షంలో ఆదివాసు లందరిని ఐక్యంచేసి భారీఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే ఈదినోత్సవ సందర్భంగా నిధులు కేటాయించి అధికారిక కార్యక్రమాలు జరపాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఆదివాసి నాయకులు పూనెం ప్రదీప్ కుమార్, కారం సుందరయ్య చిక్కాల బాలకృష్ణ, పాయం లక్ష్మణరావు,పోడియం రాజు, పిట్టరామారావు, కోటంజయరాజ్ కుర్సం రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రమంత్రి కొలుసు పార్థసారథి,దృష్టికి!..

**మనవరా రామచంద్రాపురంలో ఉన్న ప్రధానసమస్యలు వివరించా!..**

**తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!..**



**వి.ఆర్.పురం,ఆగస్టు6(ప్రజాజ్యోతి ప్రతినిధి)**మన వరరామ చంద్రాపురం, మండలంలో ప్రధానంగా ఉన్నటు వంటి సమస్యలను అమరావతిలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రి కొలుసు పార్థసారథి,కి వివరించానని తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, సూచించారు. గురువారం, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ మరియు ఇన్ఫర్మేషన్ పబ్లిక్ రిలేషన్స్,శాఖమంత్రి కొలుసు పార్థసారథిని, మర్యాదపూర్వకంగా, కలిసి మండలంలో, ప్రధానమైన పలు సమస్యలు వివరించానని చెప్పారు.విలీన మండలాల్లోని సాధ్యాసాధ్యాలైన కొన్ని మంత్రి కొలుసు పార్థసారథి, దృష్టికి తీసుకు పరస్కరించాలని విజ్ఞప్తి చేశానన్నారు.

## ప్రజా సంక్షేమం... అభివృద్ధే ధ్యేయంగా కూటమి పాలన

**ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి**

**తుంబలబీడు గ్రామంలో వైభవంగా 'డోర్ టూ డోర్' కార్యక్రమం**





**ఆలూరు/హోళగుంద,ఆగస్టు 06, ప్రజా జ్యోతి న్యూస్** ప్రజా సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి పాలన కొనసాగుతోందని ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు.ఆలూరు మండలం పరిధిలోని తుంబలబీడు గ్రామంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా "రెండేళ్ల నమ్మకం – సంక్షేమం – అభివృద్ధి" నినాదంతో నిర్వహించిన 'డోర్ టూ డోర్'కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో దిగ్విజయంగా పూర్తయింది.ఈ కార్యక్రమానికి ఆలూరు టీడీపీ ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి హాజరై, గ్రామంలోని ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్లారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలు తీరును నేరుగా అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజల సమస్యలను ఓపికగా వింటూ,వారితో మమేకమయ్యారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా తమ పాలన ముందుకు సాగుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుడ్ షెఫర్డ్ పాఠశాలపై సమగ్రమైన విచారణ జరిపి సీజ్ చేయాలి

**డిఈఓ సుధాకర్ కి వినతిపత్రం అందచేసిన ఆర్ పి ఎస్ ఎఫ్, పి ఆర్ ఎస్ వై ఎఫ్ నాయకులు**



**ఎమ్మిగనూరు, అగస్ట్ 06(ప్రజాజ్యోతి):** పట్టణంలోని గుడ్ షెఫర్డ్ పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేకుండా విద్యార్థుల తో చెలగాట మాడుతున్నారని, పాఠశాలపై సమగ్ర విచారణ జరిపించి నిబంధనలు ఉల్లంఘించి నట్లు అయితే వెంటనే సీజ్ చేసి యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్ పి ఎస్ ఎఫ్, పి ఆర్ ఎస్ వై ఎఫ్, ఆర్ఏవి ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీ ఈఓ) సుధాకర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు కృష్ణ, ఆఫ్రిది, రఘునాథ్ మాట్లాడుతూ, గుడ్ షెఫర్డ్ పాఠశాల ప్రారంభమై దాదాపు 20 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ అదే రేకుల షెడ్లలో పాఠశాలను నిర్వహించడం విద్యార్థుల భద్రతకు, విద్యా ప్రమాణాలకు తీవ్ర విఘాతం కలిగిస్తోందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా శాశ్వత భవనాలు, విశాలమైన తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, ఆటస్థలం వంటి కనీస మౌలిక వసతులు లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు, భారీ మొత్తంలో డొనేషన్లు దీనికి అదనంగా బుక్స్ యూనిఫామ్ రకాల పరీక్షల ఫీజులు ని వివిధ రకాలైనటువంటి పేర్లు పెట్టి వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చారని ఆరోపించారు. విద్యా హక్కును దెబ్బతీసే విధంగా యాజమాన్యం వ్యవహరిస్తోందని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాబట్టి జిల్లా విద్యాశాఖ అధికారులు గుడ్ షెఫర్డ్ పాఠశాలపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, అన్ని అంశాలపై నివేదిక రూపొందించి, నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే పాఠశాలను సీజ్ చేసి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీఈఓ సుధాకర్ గారిని కోరారు. అనంతరం డిఈఓ గారు సానుకూలంగా స్పందించి గుడ్షెపార్డ్ స్కూల్ పై కఠిన చర్యలు తీసుకుంటాము అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో నాయకులు బబ్లు, కాలం, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## హోటళ్ల,డాబాల యజమానులు నిబంధనలు పాటించాలి దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు



**దువ్వూరు,ఆగస్టు 06 ( ప్రజా జ్యోతి )** హోటళ్ళు, దాబాలు యజమానులు నిబంధనలు పాటించాలని దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు అన్నారు. గురువారం మండల పరిధిలోని జాతీయ రహదారిపై హోటళ్లు,డాబాల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడే దుండగులు దాబా హోటళ్లు, ఆసరాగా చేసుకుని దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందని, రాత్రి వేళల్లో 10 గంటల వరకు హోటళ్లను మూసివేయాలన్నారు. ప్రతీ ఒక్కరు విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, గంజాయి లాంటి నిషేధిత మత్తు పదార్థాలు, మద్యం విక్రయాలు,సిట్టింగ్ ఏర్పాటు చేయకూడదన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారి,పోలీస్ సిబ్బంది మరియు హోటల్ యజమానులు పాల్గొన్నారు.

## మెగా 2025 డీఎస్సీ లీక్ పై డోన్ వైయస్సార్ పార్టీ రిలే నిరాహార దీక్ష,



**డోన్ ( ప్రజా జ్యోతి )ఆగస్టు 6** నంద్యాల జిల్లా డోన్ టౌన్ లో గురువారంకూటమి ప్రభుత్వం అక్రమాల పై రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకుబుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిసారధ్యంలో డోన్ పట్టణం పాత బస్టాండ్ లోసమైక్యాంధ్ర కట్ట వేదికగా పెద్ద ఎత్తున చేపట్టిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైనది శుక్రవారం యధావిధిగా ప్యాపిలి మండలం వారి ఆధ్వర్యంలో నిర్వహించబడును ఈ కార్యక్రమాన్ని డోన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీరిలే నిరాహార దీక్షలో పాల్గొన్న వాళ్లను వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మరసం ఇచ్చి రిలే నిరాహార దీక్ష విరమింప చేయడం జరిగింది ఈ కార్యక్రమంఇంచార్జ్ ఎద్దుల రాజేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, జడ్పిటిసి రాజకుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్,డోన్ మండల అధ్యక్షులు సోమేశ్ యాదవ్,వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామచంద్రుడు, మెట్ట రవి, సోమశేఖర్, పాలుట్ల రఘురామ్ డోన్ పట్టణ యువజన అధ్యక్షులు చలం వంశీ, జనరల్ సెక్రెటరీ చంద్ర, మేడా రఘు పెయింటర్ వెంకటేష్ ,దారా ప్రతాపరెడ్డి ,ఆర్ట్ రమణ, వెంకటనాయునిపల్లె వైయస్సార్ నాయకులు కే రాజు,జానకి రాముడు, కుమార్ ,బోయిని ఎలరాముడు, వంకమ్ రమణయ్య, ఎరుకలి రఘు, యూత్ లీడర్ వలి ,యూత్ లీడర్ శేక్ష ,మాజీ కౌన్సిలర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, బేతంచర్ల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, మద్దతుదారులు పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమం యధావిధిగా శుక్రవారం ప్యాపిలి వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో జరుగుతున్నదని తెలిపారు,

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చుండూరు దళిత మృతవీరులకు ఘన నివాళులు






**గుంతకల్లు ప్రతినిధి ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** కే ఎన్ పి ఎస్, ఐఎఫ్టియు, ఎస్సీ ఎస్టీ జేఏసీ, ఐసా విద్యార్థి సంఘం, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అనంతపురంలోని ఎన్జీ హోమ్ లో చుండూరు దళిత మృతవీరుల 35వ సంస్మరణ సభను నిర్వహించడం జరిగినది. చుండూరు, కారంచేడు సంఘటనలో మరణించిన దళితులకు ఘనంగా నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగినది. ఈ సభకు సభ అధ్యక్షులుగా కే ఎన్ పి ఎస్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు వహించినారు. ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్, ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సాకే హరి, ఐసా విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి వేమన మాట్లాడుతూ ఉమ్మ డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చుండూరు కారంచేడు కదిరి కుప్పం వేంపెంట లక్ష్మీపురం తదితర సంఘటనల్లో దళితుల మీద పాలకుల సహకారంతో అగ్రకుల ఆధిపత్యం వారు అమానుష సంఘటనలకు పాల్పడడం జరిగినది. ఈ సంఘటనలలో అనేకమంది దళితులు మరణించడంతో వాటినీ వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు రావడం జరిగినది. దీని ఫలితంగానే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ రావడం జరిగినది. దీన్ని కూడా మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి అనేక ప్రయత్నాలు చేయడం జరిగినది . పీడిత ప్రజలు ఉన్నత చదువులు చదివిన, పాలకులను ప్రశ్నించిన ఆర్థిక సామాజిక రాజకీయం గా ఎదిగిన సహించలేక పీడిత కులాల ప్రజల మీద దాడులకు తెగబడడం అక్రమ కేసులు బనాయిం చడం జరుగుతున్నది. వీటిని ఎదుర్కోవాలంటే కమ్యూనిస్టు భావజాలం ద్వారా మాత్రమే ఎదురుకొ ని నిలబడతామని పిలుపు నిస్తూ అనేక పీడిత కులాల ప్రజలు తమ అస్తిత్వం కోసం జరిపే పోరాటాలను మనమందరం బలపరిచి ఆ ఉద్యమాలలో భాగస్వాము లు కావడం ద్వారానే ప్రజల్ని చైతన్యవంతులు చేయడం జరుగుతుందని తెలపడం జరిగినది. ఐఎఫ్టియు నగర అధ్యక్షులు దావీద్, అరుణోదయ సంస్కృత సమాఖ్య జిల్లా నాయకులు ముత్యాలు ఓపిడిఆర్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రకాష్, చంద్ర చల్ల హరి బుడగ జంగాల సంఘశీ జిల్లా కార్యదర్శి అంజి తదితరులు మాట్లాడం జరిగినది. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు రాజేష్ అనిల్ వన్నూరు రామచంద్ర మహేష్ సభలో విప్లవ పాటలను పాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో రామంజి, నరసప్ప, ఈశ్వరయ్య, నాగభూషణం, దాదబీ, నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రీరామ రక్ష

**--ఆరు నెలలు తల్లిపాలే ఇవ్వాలి**
**--పుట్టిన గంటలోపే పట్టించాలి**
**--ఒమ్మంగిలో తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమం**
**-- సీడిపివో పద్మావతి ఆధ్వర్యంలో కార్యక్రమం..**



**కాకినాడ జిల్లా ఆగస్టు 06(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** తల్లిపాలే బిడ్డకు శ్రీరామ రక్ష అని,పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడం ప్రారంభించాలని ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి సూచించారు.తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులు,బాలింతలు,చిన్నారుల తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సీడీపీవో పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.బిడ్డ పుట్టిన మొదటి గంటలోపే తల్లిపాలు పట్టించాలని,మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు.ఈ సమయంలో తేనె,పశువుల పాలు,ఇతర పానీయాలు,డబ్బా పాలు ఇవ్వకూడదని తెలిపారు.బిడ్డకు అవసరమైన నీరు,పోషకాలు,రోగనిరోధక శక్తిని అందించే కీలక పదార్థాలు తల్లిపాలలోనే లభిస్తాయని వివరించారు.తల్లిపాలు బిడ్డ ఎదుగుదలకు,ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడటంతో పాటు తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తాయని వివరించారు.

**కూటమి ప్రభుత్వంతో మహిళా,శిశు సంక్షేమానికి ప్రాధాన్యం**

ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలు,చిన్నారుల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు,చిన్నారులకు అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో మహిళలు,పిల్లల సంక్షేమానికి అవసరమైన చర్యలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు.తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతి తల్లికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొప్పన నాని రామకుర్తి కామేష్,సత్యంశెట్టి సీతబాబు,రామిశెట్టి మునిసిబు,సుంకర భవాని,ముద్దా బుల్లబ్బాయి,రాచపల్లి పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ కె ఉషశ్రీ,అంగన్వాడీ సూపర్‌వైజర్ ఎన్ వరలక్ష్మి,ఏఎన్ఎంలు జ్యోతి, వీరలక్ష్మి,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెలియాపుట్టి మండల కేంద్రంలో కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై వైఎస్సార్‌సీపీ రిలే నిరాహార దీక్ష






**మెలియాపుట్టి (ప్రతినిధి)ప్రజా జ్యోతి ఆగస్టు 6 :**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు, అలాగే వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్థలం: మెలియాపుట్టి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద తేదీ: 06-08-2026 (గురువారం) **సమయం:** ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకుప్రధాన డిమాండ్లు కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ (ఙూజ) ప్రక్రియలో జరిగిన అక్రమాలపై సీబీఐ ద్వారా సమగ్ర విచారణ జరిపించాలి.డీఎస్సీ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలి పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి వారి భవిష్యత్తును కాపాడాలి.ఎన్నికల హామీ మేరకు యువతకు నెలకు ?3,000 నిరుద్యోగ భృతిని తక్షణమే వారి ఖాతాల్లో జమ చేయాలి.ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ మండల పరిధిలోని మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, మండల వై ఎస్ ఆర్ సి పి యూత్ అధ్యక్షులు, మండల బూత్ కన్వీనర్, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు వైఎస్సార్ సీపీ సమరయోధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

## వైఎస్ఆర్సిపి చేస్తున్న రిలే నిరాహార దిక్షలకు ఏఐఎస్ఎఫ్ , పి డి ఎస్ యు మద్దతు

**కూటమి ప్రభుత్వంలో డీఎస్సీ లో జరిగే అక్రమాలపై సిబిఐ సమగ్ర విచారణ జరపాలి**
**పెండింగ్ లో ఉన్న 10200కోట్ల స్కాలర్షిప్ రీయింబర్స్మెంట్ ను విడుదల చెయ్యాలి**
**నిరుద్యోగులకు నిరుద్యోగభృతి 3000రూపాయలు ఇవ్వాలి**




**గుంతకల్లు ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** డీఎస్సీ విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు ఏఐఎస్ఎఫ్ వైయస్సార్ఎస్ యు పోరాటం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు వైఎస్ఆర్సిపి రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ దీక్షకు ఏఐఎస్ఎఫ్, పి డి ఎస్ యు సంపూర్ణ భద్రత తెలుపు తుందని అన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ మాట్లాడుతూ డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సిబిఐ ప్రత్యక్షమైనటువంటి సమగ్ర విచారణకు ఎంక్వయిరీ కమిటీని వేయాలి అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది విద్యార్థులు పోటీ పడేటువంటి పరీక్షలలో అంత కూటమి నాయకుల వారి అనుచరులకె ఉద్యోగాలు ఇస్తున్నారునీ అన్నారు.ఇలాంటి దానిని అరికట్టాలి ఈరోజుల్లల్లో ఉద్యోగాలు రావడానికి లక్షలు లక్షలు అప్పు చేసి వివిధ నగరాల్లో కోచింగ్ తీసుకుంటున్నారు లక్షల లక్షలు అప్పుచేసి ప్రభుత్వ ఉద్యోగం రాకపోతే విద్యార్థులు నిరుద్యోగులు తీవ్రంగా గాయపడే అవకాశాలుంటాయి అదే విధంగా పెండింగ్ లో ఉన్న 10200 పదివేల రెండు వందల కోట్ల రూపాయలు స్కాలర్షిప్ ఫీజు రియంబ ర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి రాష్ట్రంలో నిరు ఉద్యోగతో బాధపడుతున్న నిరుద్యోగులకు 3000 మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని కోరుతున్నాము ఈ సమస్యల్ని పరిష్కరించ కపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తాము విద్యార్థుల సమస్యలపై నిరుద్యోగుల సమస్యలపై శాసనసభ సమావేశాల్లో చర్చించడానికి చేతకాకపోతే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని ఈ సందర్భంగా చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు షాహిర్ స్వేంతన్ శ్రవణ్ మోహిత్ అర్జున్ ,మోహన్, తలారి సాయి, అజయ్, సుభాష్, శశి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ డీఎస్సీ అక్రమాలపై వైసిపి రిలే నిరాహార దీక్ష

**విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి**

**డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాల వై. నైరుతి రెడ్డి**




**గుంతకల్లు ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** మెగా డీఎస్సీ-2025 నియామక ప్రక్రియలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని వైఎస్సార్‌సీపీ యువజన, విద్యార్థి రంగాలు తీవ్ర స్థాయిలో డిమాండ్ చేస్తూ గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు భారీ నిరసనలు చేపట్టారు. ఏపీ డీఎస్సీ అక్రమాలపై డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాల వై. నైరుతి రెడ్డి అన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ పిలుపుమేరకు పట్టణంలో ఆగస్టు 6 నుండి 9వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో డీఎస్సీ అభ్యర్థులకు మద్దతుగా రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యా యి. రిలే నిరాహార దీక్షల్లో మొదటి రోజు వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం, వాలెంటీర్ విభాగం నాయకులు దీక్షల లో కూర్చోవటం జరిగింది. దీక్ష శిబిరంలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి వైఎస్సార్‌సీపీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం నిర్వ హించిన డీఎస్సీ నియామక ప్రక్రియలో తీవ్రమైన అవకత వకలు చోటుచేసుకున్నాయ ని ఆరోపించారు. అభ్యర్థుల కు పారదర్శకంగా న్యాయం చేయాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిం దని విమర్శించారు. వేలాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని అన్నారు. అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సిబిఐ తో విచారణ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశా ఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. గుంతకల్లు పట్టణంలో సొంత టీడీపీ పార్టీకు సంబందించిన ఉడుదల ప్రభావతి అనే మహిళా న్యాయం కోసం దీక్షలు చేస్తుంటే పోలీసులు దీక్షకు అనుమతి ఇచ్చి ఆమె దీక్షను బలవంతంగా బాగ్నం చేసారూ అన్నారు. సొంత పార్టీ నేతలు డీఎస్సీ లో అవకతవకలు జరియి అని దీక్షలు చేస్తుంటేనే అర్థం అవుతుంది. కూటమి ప్రభుత్వం ఏంత దిగజారు డుగా వ్యవహరిం స్తుంది అని అన్నారు. డీఎస్సీ అభ్యర్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన అండగా నిలిచి పోరాటాన్ని కొనసాగిస్తుం దని స్పష్టం చేశారు. అదే విధంగా పెండింగ్ లో ఉన్న ఫీజ్ రియాంబర్స్ మెంట్ విడుదల చేయాలనీ,నిరుద్యోగులకు ఇచ్చిన హామీ 3 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ రాష్ట్ర నాయకులు జింకల రామాంజనేయులు, ఎస్టి రాష్ట్ర నాయకులు గోవిందు నాయక్, ఖలీల్, బషీద్,వీరేష్, మంగి నరేష్, గుంతకల్లు పట్టణ, మండల ప్రజా ప్రతినిధులకు ,పార్టీ శ్రేణులకు, నాయకులకు కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు, యువకులు నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# మంగళగిరి జనవాణి కార్యక్రమంలో అనంతగిరి మండల జన సమస్యలపై వినతి పత్రాలు అందజేసిన జనసేన పార్టీ జన నాయకుడు చిట్టం మురళి






**అనంతగిరి మండలం. ఆగస్టు 6. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలంలోని గిరిజన గ్రామాల్లో సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి కొరత, రహదారుల సౌకర్యం వంటి కీలక సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు చిట్టం మురళి మంగళగిరిలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో వినతిపత్రాలు సమర్పించారు. గిరిజన ప్రజల ప్రాథమిక అవసరాలను పరిష్కరించాలని కోరుతూసంబంధిత అధికారులకు, పార్టీ నాయకులకు సమస్యలను సమగ్రంగా వివరించారు.విశాఖపట్నం ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్, ఉత్తరాంధ్ర మహిళా రీజినల్ కో-ఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీరాజ్లకు వినతిపత్రాలను అందజేశారు.అనంతగిరి మండలంలోని కివర్ల పంచాయతీ. జాలడ గ్రామంలో జల్ జీవన్ మిషన్ నిర్మాణపు పనులు అర్థాంతంగా అనంతగిరి మండల మంచినీటి విభాగం అధికారులు నిలిపివేశారనివివరించారు. కోట్ల రూపాయలు వెచ్చించి ప్రారంభించిన పథకం గ్రామ ప్రజలకు అందుబాటులోకి రాకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇప్పటికీ గ్రామస్థులు దూర ప్రాంతాల నుంచి నీటిని మోసుకొచ్చే పరిస్థితి నెలకొనిందని, వేసవి కాలంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని నిలిచిపోయిన పనులను పూర్తి చేసి గ్రామానికి శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జల్ జీవన్ నిర్మాణ పనుల్లో అవినీతి అక్రమాలు జరిగాయని విచారణ చేపట్టి స్థానిక గిరిజన ప్రజానీకానికి న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు.పినకోట పంచాయతీ పరిధిలోని వీరభద్రపురం గ్రామం నుంచి జీనబాడు పంచాయతీపరిధిలోని వలసల గరువు గ్రామం వరకు సుమారు ఐదు కిలోమీటర్ల రహదారి నిర్మాణం చేపట్టాలని వినతి పత్రములోపేర్కొన్నారు.ప్రస్తుతం రహదారి లేకపోవడంతో గిరిజనులు రైవాడ రిజర్వాయర్‌ను పడవల ద్వారా దాటి ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో పడవ ప్రయాణాల వలన గిరిజనులు ప్రాణాలు కోల్పోయిన విషాద సంఘటనలను గుర్తు చేస్తూ, అలాంటి ఘటనలు ఇకపై పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని.ముఖ్యంగా గర్భిణులు, విద్యార్థులు, వృద్ధులు, రైతులు, అత్యవసర వైద్య సేవలు అందక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి రహదారి నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్‌ను చిట్టం మురళి కోరారు. రహదారి పూర్తయితే గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు లివిద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి రంగాల్లో కూడా గిరిజన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా సకాలంలో గ్రామాలకు చేరుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వినతి పత్రం స్వీకరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ సమస్యల తీవ్రతను గుర్తించి సంబంధిత మండల ప్రజా పరిషత్ అధికారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చిట్టం మురళి తెలిపారు. ప్రజల సమస్యలను తీర్చేందుకుప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు గురువారం అనంతగిరిలో విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా చిట్టం మురళి మాట్లాడుతూజనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే బాధ్యతను నిర్వర్తిస్తోందన్నారు. అనంతగిరి మండలంలోని ప్రతి గిరిజన గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించే వరకు జనసేన పార్టీ పోరాడుతుందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, వైద్యం, విద్య వంటి ప్రాథమిక అవసరాల కల్పనే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు కార్యక్రమంలో జనసేన పార్టీ అనంతగిరి మండల కార్యదర్శి పాంగి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ద్వారా మైలవరం నియోజకవర్గానికి రూ.22.88 కోట్ల ఆర్థిక సాయం...!!






**పేదల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది...!"**

**ఎమ్మెల్యే వసంత...!!**

**జి.కొండూరు :(ఆగస్టు 06,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మైలవరం నియోజకవర్గంలోని పేద ప్రజలకు వైద్య చికిత్సల కోసం రూ.22,88,06,349 ఆర్థిక సాయం మంజూరైనట్లు మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. పేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయనిధి పూర్తి భరోసాగా నిలుస్తోందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు వైద్య చికిత్సల అనంతరం రియంబర్స్‌మెంట్ చెక్కులు మరియు చికిత్సకు ముందుగానే ఆసుపత్రులకు నేరుగా చెల్లించే లెటర్ ఆఫ్ క్రెడిట్ రూపంలో రికార్డు స్థాయిలో నిధులు విడుదల అవుతున్నాయని పేర్కొన్నారు.తాజాగా విడుదలైన నిధుల్లో 47 సీఎంఆర్ఎఫ్ రీయింబర్స్‌మెంట్ చెక్కుల ద్వారా రూ.43,60,817లు, అలాగే 96 ఎల్ఓసీల ద్వారా రూ.1,89,65,413లు మంజూరయ్యాయని తెలిపారు. మొత్తం 143 మంది లబ్ధిదారులకు రూ.2,33,26,230 ఆర్థిక సాయం అందినట్లు వెల్లడించారు.మండలాల వారీగా విడుదలైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల్లో మైలవరం మండలానికి అత్యధికంగా 17 చెక్కుల ద్వారా రూ.11,22,209లు, ఇబ్రహీంపట్నం మండలానికి 10 చెక్కుల ద్వారా రూ.8,54,264లు, జి.కొండూరు మండలానికి 9 చెక్కుల ద్వారా రూ.6,77,575 లు, విజయవాడ రూరల్ మండలానికి 7 చెక్కుల ద్వారా రూ.14,86,337లు, రెడ్డిగూడెం మండలానికి 4 చెక్కుల ద్వారా రూ.2,20,432లు మంజూరైనట్లు వివరించారు.పేద ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు చికిత్సకు అడ్డంకిగా మారకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో తన కార్యాలయం ద్వారా సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ దరఖాస్తులను వేగంగా పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దీంతో అనేక మంది నిరుపేదలు సకాలంలో వైద్య సేవలు పొందుతూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.



## చేనేత ,ఖాదీ వస్త్రాల అభివృద్దే ధ్యేయంగా క్లస్టర్ ఏర్పాటు

**- మహిళల శిక్షణ కొరకు అన్ని సౌకర్యాలు కల్పించాలి**

**- పీడీ డి.ఆర్.డి. ఏ కిరణ్ కుమార్**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో ఉన్న వీవర్స్ సొసైటీ బిల్డింగ్ ను,నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ గా సచివాలయాన్ని పీడీ డి.ఆర్.డి. ఏ కిరణ్ కుమార్ పరిశీలించారు. చేనేత క్లస్టర్ ఏర్పాటు లో భాగంగా మహిళలకు అందజేసే ఆధునిక నేత శిక్షణ ను వీవర్స్ సొసైటీ భవనంలో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా భవనాన్ని పరిశీలించి అతి త్వరలోనే సెంటర్ ప్రారంభోత్సవానికి కావలసిన అన్ని పరికరాలు వస్తాయను పనులు త్వరగతిన పూర్తి చేసి సుఖమా తరగతులను ప్రారంభిస్తామని తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పొందూరు ఖాదీ , చేనేత వస్త్రాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉందన్నారు. పొందూరు లో ఏర్పాటు ఖాదీ క్లస్టర్ ద్వారా ఖాదీ చేనేత వస్త్రాలను మరింత అభివృద్ధి చేయవచ్చునని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మహిళలకు ప్రత్యేక శిక్షణ అందించి వారి నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా వారి ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు పొందూరు ఖాదీ ఉత్పత్తులకు మరింత ప్రాచుర్యం పెరుగుతుందన్నారు. ఖాదీ క్లస్టర్ ద్వారా చేనేత రంగం బలోపేతం కావడంతో పాటు మహిళల ఆర్థిక సాధికారతకు ఇది దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, ఏపీఎంలు గురుగుబెల్లి శ్యామల రావు,ఆర్ రామ్మూర్తి ,సాయిబాబా వీవర్స్ సొసైటీ మేనేజర్ వట్టం శ్రీనివాస్ రావు ,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు..

**అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది......**



**చాగలమర్రి , ఆగస్టు 6( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల పరిధిలోని పెద్ద వంగలి గ్రామంలో వైద్యులు డాక్టర్ తస్లీమా సుల్తానా ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టడంతో తల్లికి ఆరోగ్యంతో పాటు శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ కవిత, ఏఎన్ఎం నూర్జహాన్, వరలక్ష్మి, ఆశ వర్కర్లు పద్మావతి రజిని, గర్భిణీ బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ద్వారా సంక్షేమ పథకాలు..

**సంక్షేమ పథకాలు వివరిస్తున్న టిడిపి నాయకులు........**



**చాగలమర్రి , ఆగస్టు 6( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** టిడిపి ప్రభుత్వం ద్వారానే సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లు ప్రవేశ పెట్టడం జరుగుతుందని పార్లమెంట్ బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు తెలిపారు. గురువారం వార్డులలో ప్రభుత్వ సంక్షేమ పథకాల పోస్టర్లను డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేశారు. ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల పోస్టర్లను అందించారు. ఈ కార్యక్రమంలో చాగలమర్రి మండల ఉపాధ్యక్షుడు కామిశెట్టి రమేష్, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ వీరం రెడ్డి భాస్కర్ రెడ్డి దూదేకుల సంఘం నాయకులు టైలర్ భాష ,ఎస్సీ స్పోక్ పర్సన్ కశినేని ఓబులేసు సల్లా ధనుంజయుడు సయ్యద్ బషీర్, ఇటుకల చంద్ర మోహన్ ఎల్లంపల్లె శంకర సుబ్బారావు నాగార్జున దాదాపీర్ మోహన్ కృష్ణ శ్రీను రమణ ఫరూక్ టీడీపీ నాయకులు పార్టీ అబిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 15 వరకు పంట బీమాకు అవకాశం..

**పంట పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది.....**




**చాగలమర్రి , ఆగస్టు 6( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** పంట బీమా ప్రీమియం చెల్లించేందుకు ఆగస్టు 15 వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని రైతులందరూ వినియోగించుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం గురువారం తెలియజేశారు. చాగలమర్రి మల్లె వేముల, మద్దూరు పెద్ద భోజనం గ్రామాలలో శాస్త్రవేత్తలు బృందం పర్యటించారు. ఎల్ నినో ప్రభావం వలన నీటి వినియోగం ఎక్కువగా ఉండే పంటల కు ప్రత్యామ్నయంగా తక్కువ నీటితో పండే పంటలను రైతులు వేసుకోవాలని సూచించారు. శాస్త్రవేత్తల బృందంలో వ్యవసాయ శాఖ అధికారి రంగ నేతాజీ, వ్యవసాయ విస్తరణ అధికారి మంజుల, వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

## ఈరమ్మ బలవన్మరణ ఘటనపై లసమగ్ర దర్యాప్తు జరపాలి

-వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్‌రెడ్డి



**ఎమ్మిగనూరు, అగస్ట్ 06(ప్రజా జ్యోతి ):** గోనెగండ్ల చెందిన చాకలి ఈరమ్మ బలవన్మరణ ఘటనపై సమగ్ర, నిష్పక్షపాత దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్‌రెడ్డి డిమాండ్ చేశారు. బాధిత కుటుంబం పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు, పోలీసులు సకాలంలో స్పందించకపోవడంతోనే విషాదం జరిగిందని ఆరోపించారు. ఈరమ్మ భూమికి సంబంధించిన పత్రాలను మీడియా ముందు ప్రదర్శించిన ఆయన, రెవెన్యూ అధికారులు, గోనెగండ్ల సీఐపై వచ్చిన ఆరోపణలపై స్వతంత్ర విచారణ చేపట్టాలని కోరారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ జోక్యం చేసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.రైతులు, బలహీన వర్గాల సమస్యలపై ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి స్పందించాలని కోరారు. వారం రోజుల్లోగా చర్యలు తీసుకోకపోతే నియోజకవర్గవ్యాప్తంగా ప్రజాస్వామ్యబద్ధమైన ఆందోళనలు చేపడతామని రాజీవ్‌రెడ్డి హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు బి.ఆర్. బసిరెడ్డి, టి.కె. బందె నవాజ్, మన్సూర్, తిరుమల్‌రెడ్డి, అగ్రహారం నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురం బ్రాంచ్ కెనాల్ పనులను వేగవంతం చేయాలి: కలెక్టర్ హరేంధిర

ప్రసాద్.



**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి)** పిఠాపురం బ్రాంచ్ కెనాల్ కింద ఉన్న ఆయకట్టు చివరి భూముల వరకు సాగు నీటిని సమర్థవంతంగా అందించడమే లక్ష్యంగా కాలువ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. పనుల్లో అత్యంత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆయన జలవనరుల శాఖ ఇంజనీర్లకు స్పష్టం చేశారు. గురువారం ఆయన జలవనరుల శాఖ అధికారులతో కలిసి పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా గొల్లప్రోలు కొత్త కలింగలు, బలకట్టు, నల్లకొండ, గాలికొండ ప్రాంతాల్లో జరుగుతున్న కాలువ అభివృద్ధి పనులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. రాజా రావు బహాదుర్ చెరువు అభివృద్ధి పనులతో పాటు, చెరువు మిగులు జలాల నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం 12వ షూయిస్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన నిధుల కేటాయింపులను, కాండ్రకోట – పిఠాపురం కాలువ అభివృద్ధి పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి అధికారులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. ఈ పర్యటనలో మునిసిపల్ కమిషనర్ దివిజ సంపతి, గొల్లప్రోలు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు, బసా చిట్టిబాబు, నాయకులు,జలవనరుల శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిఠాపురం నియోజకవర్గ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు గొల్లప్రోలు రైతుల విన్నపం

**శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాల భవనం..**

**--ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని విధులు నిర్వహిస్తున్న సిబ్బంది**



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పశువైద్యశాల భవనం తీవ్ర శిథిలావస్థకు చేరుకుంది. ఏ క్షణంలో ఏ ముప్పు ముంచుకొస్తుందో తెలియని ప్రమాదకర స్థితిలో ఉండడంతో స్థానిక రైతులు, పశుపోషకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తక్షణమే స్పందించి, ఇక్కడ నూతన భవనాన్ని నిర్మించాలని మండల ప్రజలు, రైతులు బలంగా కోరుకుంటున్నారు.

### భయం గుప్పిట్లో సిబ్బంది, రైతులు

ప్రస్తుత భవనం పూర్తిగా శిథిలమై, పైకప్పు పెచ్చులు ఊడిపడుతోంది. ఇటువంటి ప్రమాదకర భవనంలోనే పశువైద్య సిబ్బంది తమ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని విధులు నిర్వహించాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవన పరిస్థితి ఇంత దయనీయంగా ఉన్నా, సంబంధిత శాఖా అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గొల్లప్రోలు మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రతిరోజూ వందలాది మంది రైతులు తమ పశువులకు చికిత్స చేయించడానికి ఈ ఆసుపత్రికి వస్తుంటారు. అయితే, కనీస సౌకర్యాలు లేకపోవడం, భవనం కూలిపోయేలా ఉండడంతో పశువులకు సకాలంలో వైద్యం అందించడం అటు సిబ్బందికి, ఇటు రైతులకు పెద్ద సవాలుగా మారింది. వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పాడి పరిశ్రమను ప్రోత్సహించాల్సిన అధికారులు, పశువుల ఆరోగ్య సంరక్షణను గాలికొదిలేశారని పశు పోషకులు ప్రజలు రైతు లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### యుద్ధప్రాతిపదికన నూతన భవనం నిర్మించాలి

ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదకరంగా మారిన ఈ శిథిల భవనాన్ని పూర్తిగా తొలగించి, ఆధునిక వసతులతో కూడిన నూతన పశువైద్యశాల భవనాన్ని యుద్ధప్రాతిపదికన నిర్మించాలని మండల రైతులు, ప్రజలు పాలకులను కోరుతున్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం స్పందించే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ సమస్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సీమకు త్రాగు, సాగుకు వెంటనే నీరు విడుదల చేయాలి..!

-అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి

-రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి




**దువ్వూరు,ఆగస్టు 06 ( ప్రజా జ్యోతి )** శ్రీశైలం ప్రాజెక్టు నుంచి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా తక్షణం త్రాగునీటి తోపాటు పంటల సాగుకు వెంటనే నీరు విడుదల చేయాలని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి,రైతువిభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి లు డిమాండ్ చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం వల్ల జిల్లాలో ఖరీఫ్ లో సాగు కావలసిన పంటల విస్తీర్ణం పూర్తిగా తగ్గిపోయింది. ఎక్కడో కొంత బోర్ల కింద మాత్రమే పంటలు సాగు చేశారు. ఆరుతడి పంటలు సాగు చేసుకునేందుకు అయినా తగినంత వర్షపాతం లేకపోవడంతో ఆ పంటలు కూడా వేయలేని పరిస్థితి దాపురించింది. జిల్లాలో ఉన్న రిజర్వాయర్లలో నీటిమట్టం పూర్తిగా అడుగంటి పోయింది. ప్రస్తుతం రిజర్వాయర్లలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా వచ్చే నీటితో నిండే రిజర్వాయర్లు గోరకల్లు రిజర్వాయర్ లో2.4 టీఎంసీలు, అవుకు రిజర్వాయర్ లో 0.76 టీఎంసీ, గండికోట రిజర్వాయర్ లో15.87.టీఎంసీ, వామి కొండ రిజర్వాయర్లో 0.65, సర్వరాయ సాగర్ 0.45, చిత్రావతి 3.36, పైడిపాలెం 3.15, మైలవరం రిజర్వాయర్లో 2.46 టీఎంసీల నీరు ఉన్నది. వెలుగోడు 1.65 టీఎంసీలు, ఎస్సార్ 1తెలుగు గంగా డ్యామ్ లో 090 టిఎంసీలు, ఎస్ ఆర టీఎంసీల, బ్రహ్మం సాగర్,నికరజలాలు వాటా కలిగిన కేసీ కెనాల్ 10 టిఎంసిల నీరు రావాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరం. శ్రీశైలం రిజర్వాయర్ లో 854 అడుగుల నుండి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీరు విడుదల చేసి జిల్లాలోని ప్రాజెక్టులకు మరియు కేసీ కెనాల్ కు నీరు అందించాలని అఖిల భారత రెడ్డి సంఘం డిమాండ్ చేస్తోంది. పట్టిసీమ ద్వారా కృష్ణ డెల్టా ఆయకట్టుకు నీరు వదిలి ఆ మేరకు శ్రీశైలం వెనుక జలాలను రాయలసీమకు మళ్ళి స్తామని ప్రభుత్వం అనేక దఫాలుగా ప్రకటనలు చేసింది. ఆ మాటలు నీటి మీద రాతలుగా ఉండకుండా ఆచరణలో పెట్టాల్సి ఉందని అప్పుడే రాయలసీమ జిల్లాలకు కొంతైనా మేలు చేసిన వారు అవుతారని ఆ దిశగా ప్రజాప్రతినిధులు ప్రభుత్వం పైన ఒత్తిడి తెచ్చి నీరు అందించేందుకు ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని రెడ్డి సంఘము నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు అమ్మిరెడ్డి చిన్న అంకిరెడ్డి, భూమిరెడ్డిపల్లె వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్లే దిగువ నేలటూరు జగనన్న కాలనీలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మాణం

**సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్**



**బ్రహ్మంగారిమఠం -ప్రజా జ్యోతి ఆగస్టు 6** మండలంలోని దిగువ నేలటూరు గ్రామ జగనన్న కాలనీలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మాణ పనులు కొనసాగుతున్నప్పటికీ, వాటిని అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు ఏమీ పట్టనట్లుగా వ్యవహరించడం అత్యంత బాధాకరమని సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ తీవ్రంగా ఆక్షేపించారు.దిగువ నేలటూరు జగనన్న కాలనీలో ఇప్పటికే సుమారు 70 మంది పేద కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసింది. అదే ప్రాంతంలో రైతు భరోసా కేంద్రం (ఆర్బీకే) కూడా ఏర్పాటు చేయబడింది. దీనివల్ల ఆ భూమి ప్రజా అవసరాల కోసం ప్రభుత్వం కేటాయించిన భూమి అనే విషయం అధికారులకు తెలియదా అని అయన ప్రశ్నించారు.ప్రత్యేకించి దిగువ నేలటూరు ఎస్సీ కాలనీకి చెందిన పేద కుటుంబాలకు ప్రస్తుతం నివాసం ఉంటున్న స్థలం వర్షాకాలం వస్తే భూమిలోనుండి నీరు ఊట రూపంలో నిరంతరం పరుతూ ఉంటుంది. దీనివలన ప్రజలు అవస్థలు పడుతు వారి ఇళ్లు కూడా ప్రమాదాపూటంచుల్లో ఉన్నాయి. ఇలాంటి పరిస్థితిలో భవిష్యత్తులో ఇళ్ల స్థలాలు కేటాయించాలంటే అందుబాటులో ఉన్న ప్రధాన ప్రభుత్వ భూమి ఇదొక్కటే. అలాంటి స్థలాన్ని ప్రజా ప్రయోజనాలకు కాకుండా ఇతర అవసరాల కోసం వినియోగించేందుకు ప్రయత్నించడం సామాజిక న్యాయానికి, పేదల హక్కులకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.స్థానిక ప్రజలు పలుమార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం, నిర్మాణ పనులను నిలిపివేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శించడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ శాఖదే అయినప్పటికీ, అధికారులు తమ బాధ్యతలను విస్మరించడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని అయన అన్నారు.ప్రభుత్వ భూమిపై ఏ నిర్మాణమైనా చేపట్టే ముందు సంబంధిత శాఖల అనుమతులు, భూ కేటాయింపు వివరాలు, ప్రజా అవసరాలపై ప్రభావం వంటి అంశాలను పూర్తిగా పరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ ప్రక్రియలో పారదర్శకత పాటించకపోతే ప్రజల్లో అనుమానాలు మరింత పెరుగుతాయని అన్నారు. పేదల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ప్రభుత్వ భూములను కాపాడాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలను కలుపుకొని ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని పెద్దుల్లపల్లి ప్రభాకర్ హెచ్చరించారు.

# బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

-మండల అధ్యక్షుడు శరకణం రాజబాబు

--కిర్లంపూడి మండల కార్యవర్గ సమావేశంలో నాయకుల పిలుపు

--పార్టీలో చేరిన 10 మందికి కండువాలు కప్పి ఆహ్వానం



**కాకినాడ జిల్లా ఆగస్టు 6 ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**కిర్లంపూడి మండల భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం మండల కేంద్రంలోని ఏఎన్ఎల్ స్కూల్లో మండల అధ్యక్షుడు శరకణం రాజబాబు అధ్యక్షతన నిర్వహించారు.జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి కుండల సాయికుమార్ యాదవ్,కిర్లంపూడి మండల ఇన్‌చార్జిలు భీమశంకర్,గంగరాజు,ఎస్ఎస్ రాంకుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు,భవిష్యత్ కార్యాచరణపై నాయకులు,కార్యకర్తలు విస్తృతంగా చర్చించారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని,కేంద్ర పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన 10 మంది బీజేపీలో చేరగా,వారికి పార్టీ నాయకులు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కార్యవర్గ సభ్యులు,మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు అల్లు శివరామకృష్ణ,నాయకులు ఐవీవీ సత్యనారాయణమూర్తి, శరకణం కన్నారావు,మండల ప్రధాన కార్యదర్శులు కోనేటి శ్రీనివాసరావు,మిరియాల వెంకటేష్,మండల ఉపాధ్యక్షులు భువనగిరి కాశీ విశ్వనాథం,బుద్ధ పెద్దకాపు,కొప్పిశెట్టి జగన్, ఈసరకు శివ,పెదగాడ లోవరాజు, ఎడారి రామచంద్రరావు, మండల కార్యదర్శులు కర్రి పురుషోత్తం బొడ్డేటి చిన్నబ్బాయి, శరకణం సన్యాసిరావు, జీఎన్‌వీ సత్యనారాయణ మండల కోశాధికారి బుర్రె విజయ్‌కుమార్, మండల యువమోర్చా అధ్యక్షుడు పడాల శివ,మహిళా మోర్చా అధ్యక్షురాలు తణుకు మంగతాయారు, యువమోర్చా ప్రధాన కార్యదర్శి సామన యువరాజు తదితర సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం: రైతుల సమస్యలపై దృష్టి సారించాలి

– పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల కొరత, ఇతర ఇబ్బందులపై ప్రత్యేక దృష్టి సారించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు పిలుపునిచ్చారు. గురువారం గొల్లప్రోలు పట్టణ బీజేపీ కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఆదేశాల మేరకు నెలవారీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. చిట్టా మధు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బుర్రి మురళీధరరావు, 'మన ఊరు – మన జెండా' కార్యక్రమ కో–కన్వీనర్ సైతన సత్యకుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

### రైతులకు అండగా ఉంటాం.. మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమవ్వాలి

ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, రైతులకు ఎరువుల కొరత లేకుండా, సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని ప్రతి వార్డులో బీజేపీని బలోపేతం చేయాలని, అన్ని స్థానాల్లో పోటీ చేసేందుకు శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.మన ఊరు – మన జెండా' కార్యక్రమంలో భాగంగా గొల్లప్రోలు పట్టణంలోని ప్రతి వార్డులోనూ బీజేపీ జెండా పోల్స్ ఏర్పాటు చేయాలని నాయకులు స్పష్టం చేశారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై నిరంతరం స్పందిస్తూ, ప్రజల్లో ఉంటూ పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా నాయకులు కర్రి సత్యనారాయణ, మలిరెడ్డి నారాయణరావు, ప్రధాన కార్యదర్శి చీపూరి భాస్కరరావు, ఉపాధ్యక్షుడు మేడసాని కామరాజు, కార్యదర్శి కొత్తెం నాగేశ్వరరావు, వియ్యపు రాములు, ఓబీసీ ప్రతినిధి తంగెళ్ళ బాబురావు, యువమోర్చా నాయకులు ఈపు వెంకటరమణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో 'శక్తి'.. రక్షణకు భరోసా

--డీఎస్పీ ఏబిజీ తిలక్
--పెద్దాపురం డీఎస్పీ కార్యాలయంలో అవగాహన..
--శక్తి యాప్‌పై మహిళా పోలీసులకు మోటివేషన్ క్లాస్
--అత్యవసర వేళ షేక్ ట్రిగ్గర్‌తో పోలీసులకు సమాచారం
--ప్రతి మహిళా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునేలా అవగాహన
--పాల్గొన్న సీఐ వైఆర్కే,ఎస్సై లక్ష్మీకాంతం...



**కాకినాడ జిల్లా ఆగస్టు 6 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** మహిళలు, చిన్నారుల భద్రతకు 'శక్తి' యాప్‌ను విస్తృతంగా వినియోగించేలా అవగాహన కల్పించాలని పెద్దాపురం డిఎస్పి ఏబీజీ తిలక్ సూచించారు.కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పెద్దాపురం సబ్‌డివిజన్ పోలీసుల కార్యాలయంలో శక్తి టీమ్ మహిళా పోలీసులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు.ఈ సందర్భంగా శక్తి టీమ్‌ల విధులు,డ్యూటీ చార్ట్‌పై ఎస్డీపీవో వివరించారు. ప్రతి ఒక్కరూ శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలకు భద్రత, భరోసా కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.శక్తి యాప్‌లోని సేఫ్ ట్రావెల్ ఆప్షన్ ద్వారా మహిళలు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం ఉందన్నారు.షేక్ ట్రిగ్గర్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం చేరుతుందని వివరించారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే వేధింపులు,గృహహింస,లైంగిక దాడులు,బాల్యవివాహాలు, అపహరణలు సైబర్ వేధింపుల పై ఫిర్యాదు చేసే అవకాశం ఉందన్నారు.కుటుంబ సమస్యలపై కౌన్సెలింగ్ పొందడంతో పాటు,చిన్నారుల అదృశ్యంపై కూడా యాప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చన్నారు.అత్యవసర సమయంలో సమాచారం అందించేందుకు ఐదుగురు కుటుంబ సభ్యుల ఫోన్ నంబర్లను యాప్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు.బహిరంగ మద్యపానం, గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం,పబ్లిక్ న్యూసెన్స్ తదితర అంశాలపై కూడా ఫిర్యాదు చేయవచ్చన్నారు.డయల్ 100, 112కు నేరుగా కాల్ చేయడంతో పాటు పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌వో నంబర్లు, నైట్ షెల్టర్ల వివరాలు పొందవచ్చని వివరించారు. విద్యాసంస్థలు, షాపింగ్ మాల్స్, విద్యార్థినులు, వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లతో పాటు జాతరలు,తీర్థాల్లో శక్తి యాప్‌పై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. యువత మత్తు పదార్థాలు, వ్యసనాలకు దూరంగా ఉండేలా సానుకూల జీవనశైలిపై అవగాహన కల్పిస్తామని శక్తి టీమ్‌లు ప్రతిన పూనాయి. మహిళా రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్న ఈ కార్యక్రమంలో శక్తి టీమ్ లీడర్,ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం పెద్దాపురం సీఐ వైఆర్కే శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



**బుట్టాయగూడెం ఆగస్టు 06(ప్రజాజ్యోతి):-** ఈ నెల 09వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలవరం నియోజకవర్గ పరిధిలో నిర్వహించనున్న కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు సన్నాహక చర్యలు ప్రారంభించారు.దీనిలో భాగంగా గురువారం కె ఆర్ పురం ఐటిడిఎ పివో రాములు నాయక్,పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు,ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివాసీ సంఘాలు,ఉద్యోగ సంఘాల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లు పాల్గొనే ప్రజలు,ఆదివాసీ సంఘాలు,ఉద్యోగ సంఘాల ప్రతినిధుల సమన్వయం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, జీవన విధానం ప్రతిబింబించేలా కార్యక్రమాలను నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నాయకులు అభిప్రాయాలను వెల్లడించారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కులు, విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతులు, ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని సమావేశంలో చర్చించారు. ఆదివాసీ ప్రాంతాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు, సంఘాల నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఆదివాసీ యువతకు విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను మరింతగా అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, మహిళలు మరియు యువత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అంశంపై కూడా చర్చ జరిగింది. గ్రామస్థాయి నుంచి ఆదివాసీ ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు.అలాగే ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ కళల ప్రదర్శనలు, ఆదివాసీ ప్రతిభను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో ఆదివాసీ ప్రజలు, సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, యువత పాల్గొనేలా సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. కార్యక్రమాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు, ఆదివాసీ సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సమావేశంలో సూచించారు.ఆదివాసీ సమాజ అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, సంఘాల నాయకులు సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొని ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాల నిర్వహణపై తమ సూచనలు,అభిప్రాయాలను తెలియజేశారు.

# దిశ రద్దు మహిళా భద్రతకు అడ్డు

స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు ఇవేం పనులు..
మహిళ భద్రతపై కూటమి సర్కార్ కుటిల రాజకీయం.
ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పు బట్టిన జమ్మలమడక నాగమణి..



**కాకినాడ ఆగస్టు 6 :(ప్రజా జ్యోతి)**మహిళా భద్రతపై గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దిశ చట్టాన్ని కూటమి ప్రభుత్వం రద్దు చేయడాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి తప్పుబట్టారు. గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆమె ప్రభుత్వ విధానంపై మండిపడ్డారు. మహిళల భద్రతపై కూటమి ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో ఈ చర్యలతోనే అర్థం అవుతుందన్నారు.. నిందితులకు 21 రోజుల్లో శిక్షలు పడి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగే అంశంపై హోం మంత్రి అనిత తప్పుబట్టడం దురదృష్టకరమని అన్నారు.. ఒక మహిళగా ఆమె స్పందించాల్సిన తీరు ఇదేనా ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు మహిళల భద్రతపై పెద్ద పెద్ద మాటలు చెప్పిన చంద్రబాబు ఇప్పుడు అధికారం చేపట్టాక దిశ చట్టాన్ని రద్దు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. దేశ వ్యాప్తంగా అమలవుతున్న బిఎన్ఎస్ చట్టాలు దిశ చట్టం ఒకటి కాదన్నారు. ఇలాంటి నిర్ణయాల వల్ల నేరస్తులు రెచ్చిపోయే ప్రమాదం లేకపోలేదన్నారు.. గత ప్రభుత్వంలో అమల్లోకి వచ్చిన దిశ చట్టం ద్వారా ఏర్పాటైన దిశ పోలీస్‌స్టేషన్లు, యాప్, ప్రత్యేక వ్యవస్థను రూపొందించడం జరిగిందన్నారు. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఆ వ్యవస్థ మొత్తం నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దిశ యాప్ ద్వారా ఆపదలో ఉన్న మహిళ జిపిఎస్ ప్రదేశాన్ని గుర్తించి పోలీసులు అక్కడి చేరుకునేలా రూపొందించడం జరిగిందన్నారు. మహిళలపై జరిగే నేరాల విచారణకు ప్రత్యేక ఫోరెన్సిక్ విభాగాలను ఏర్పాటు చేయడం ద్వారా 21 రోజుల్లో బాధితులకు భరోసానిచ్చే విధంగా నిందితులకు కఠిన శిక్షలు విధించాలన్నది దిశ లక్ష్యం అని వివరించారు. అంతే కాకుండా కేసులను విచారించేందుకు ప్రత్యేక న్యాయస్థానాలను కూడా ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. మహిళలకు భద్రతను ఇచ్చే ఇటువంటి చట్టాన్ని స్వాతంత్ర్య దినోత్సవానికి కొద్ది రోజుల ముందు రద్దు చేయడం మహిళలను అవమానించడమేనన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల మహిళలకు ఇచ్చిన హామీని వెనక్కి తీసుకున్నట్టేనని అన్నారు నాగమణి..

## ప్రజలకు చేరువైన సంక్షేమం..వేగవంతమైన అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

"రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం
దువ్వూరు తెదేపా పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు



**దువ్వూరు,ఆగస్టు 06 ( ప్రజా జ్యోతి )** 'రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం' పేరుతో నిర్వహిస్తున్న 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం గురువారం దువ్వూరు మండల కేంద్రంలోని 21 పోలింగ్ బూత్ పరిధిలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గడిచిన రెండేళ్లలో కూటమి సర్కార్ అందించిన ప్రగతి కరపత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలైన తల్లికి వందనం,స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం,దీపం-2 ఉచిత గ్యాస్,అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మరియు మత్స్యకార వికాసం ద్వారా చేకూరిన ప్రయోజనాలను ప్రజలకు వివరంగా వెల్లడించారు.తెదేపా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరిస్తూ విస్తృత ప్రచారం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో కోనేటి హరి, పెంచికల పాటి వెంకట సుబ్బయ్య,శెట్టి నాగరాజు,గడ్డం ప్రసాద్, జెర్రి ప్రసాద్,ఈపూరి సత్య నారాయణ,రమేష్, పాపినేని ప్రసాద్, వెంకట రమణ మరియు మైనారిటీ నాయకులు బందే ఖాన్, బాష మొద్దీన్, సయ్యద్ బాష,గుళ్లకుంట ఖాదర్,అర్షద్ పాల్గొన్నారు.

## మన్యం బంద్‌ను విజయవంతం చేయాలి

-- మాజీ సర్పంచ్ నాగమణి
ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలకు ఆదివాసి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలి





**కూనవరం, ఆగస్టు 6:** ప్రజా జ్యోతి ఆగస్టు 8న పోలవరం జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న మన్యం బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ సర్పంచ్ నాగమణి పిలుపునిచ్చారు.అలాగే ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కూనవరంలో నిర్వహించనున్న ఆదివాసి జాతి పండుగ కార్యక్రమానికి ప్రతి ఆదివాసి మహిళ తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా రేపాక గ్రామంలో మహిళా సంఘం సమావేశం నిర్వహించి, కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సమావేశంలో ఐద్వా మహిళా సంఘం నాయకులు సోయం గౌరి, మడకం కుమారి, మడకం లక్ష్మి పాల్గొన్నారు.

## బంగారమ్మ తల్లిని దర్శించుకున్న తూర్పు కాపు నేత మక్కా సాయిబాబు నాయుడు



**జి సిగడాం , ప్రజాజ్యోతి న్యూస్:**విశాఖపట్నం గోపాలపట్నం లో వెలసి ఉన్న బంగారమ్మ తల్లిని కమిటీ వారి ఆహ్వాన మేరకు ఒక ప్రత్యేక సమస్య పరిష్కారంపై హాజరై తూర్పు కాపు రాష్ట్ర అధ్యక్షులు మక్కా సాయిబాబు నాయుడు అమ్మవారిని దర్శించుకన్నారు. ఈయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ మేరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈయనతో పాటు స్థానిక పెద్దలు తెలుకుల రమేష్, బండి దుర్గేష్, ఉమామహేశ్వరరావు, అనకాపల్లి రాము, ఉమామహేశ్వరరావు,ముత్యాలమ్మ , వై అప్పన్న, వై నరసయ్య, వై మంగయ్య, వై రమణ ,వై గోవిందా , శ్రీనివాసరావు ,పావాడ నాని మడిపల్లి కుమారు తదితరులు పాల్గొన్నారు.

## లోలుగు సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** లోలుగు సబ్ స్టేషన్ పరిధిలో ఆర్.డి.ఎస్.ఎస్ బే ఎక్స్టెన్షన్ ,లైన్ కు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగించుటకు,ఇతర అత్యవసర మరమ్మత్తులకు గాను నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈ.ఈ పైడి యోగేశ్వర రావు ఏ.ఈ వి సుధీర్ పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు సబ్ స్టేషన్ పరిధిలో గల లోలుగు ఇండస్ట్రియల్ ఫీడర్ , నందివాడ ఫీడర్, బాణం ఫీడర్ లో గల లోలుగు గ్రామం నందివాడ గ్రామం ,నరసాపుర అగ్రహారం ,భగవాన్ దాసు పేట కేశవదాసుపురం బాణం దల్లిపేట, పుల్లాజీ పేట తానేం రెడ్డిపేట బేబిరాజు పేట గ్రామాల్లో శుక్రవారం నాడు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు.

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి



**బుట్టాయగూడెం ఆగస్టు 06(ప్రజాజ్యోతి):-**డిఎస్సీ అక్రమాలకు బాధ్యతవహించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు డిమాండ్ చేశారు.డిఎస్సీ అక్రమాలపై వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పోలవరం నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో గురువారం బుట్టాయిగూడెంలో వైసిపి పార్టీ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.ఈ సందర్బంగా పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్ తెల్లం బాలరాజు మాట్లాడుతూ అధికారం వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు మెగా డిఎస్సిపై తొలి సంతకం అని చెప్పి మెగా డిఎస్సీని కాస్త ధగా డిఎస్సీ చేసి నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడుకున్నారని ఎద్దేవా చేశారు.దీనికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఏడు మండలాల వైసిపి అధ్యక్షులు,ఎంపీపీలు,జడ్పీటీసీలు,విద్యార్థి విభాగం అధ్యక్షులు,జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు, నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షులు,ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# డీఎస్సీ నియామకాలపై సీబీఐ విచారణ జరపాలి.. మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి: కురసాల కన్నబాబు



**కాకినాడ రూరల్ (ప్రజా జ్యోతి)** కూటమి ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ నియామకాల్లో జరిగిన అవకతవకలపై సీబీఐతో నిష్పాక్షిక విచారణ జరిపించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా మండల కేంద్రాల్లో గురువారం నుంచి నాలుగు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కాకినాడ రూరల్ మండలంలోని సర్పవరం జంక్షన్ వద్ద మాజీ మంత్రి కురసాల కన్నబాబు ఆధ్వర్యంలో దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తోందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సమస్యలను పక్కనబెట్టి అణచివేత ధోరణితో పాలన సాగిస్తోందని విమర్శించారు. డీఎస్సీ నియామక ప్రక్రియలో తీవ్ర అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ, ఈ వ్యవహారంపై సీబీఐతో నిష్పాక్షిక విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి డీఎస్సీ నియామకాలపై ఆధారాలతో కూడిన వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నప్పటికీ ఎన్నికల హామీగా ప్రకటించిన నిరుద్యోగ భృతిని ఇప్పటివరకు ఒక్క నిరుద్యోగికీ అందించలేదని విమర్శించారు. తక్షణమే అర్హులైన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రిలే నిరాహార దీక్షలు నాలుగు రోజుల పాటు కొనసాగనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కాకినాడ రూరల్ మండలం జడ్పిటిసి నులుకుర్తి రామకృష్ణ రాందేవ్ సూర్యప్రకాష్(చిన్న), వైఎస్ఆర్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేజీబీవీ టీచర్లను పాత స్థానాల్లోనే కొనసాగించాలి

**– సమగ్ర శిక్ష ఏపీసి అనురాధ కు యుటిఎఫ్ వినతి**



రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పు పొందిన జిల్లాలోని 25 మంది కేజీబీవీ టీచర్లను పాత స్థానాల్లోనే యధావిధిగా కొనసాగించాలని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బి.అనురాధకు యుటిఎఫ్ కడప జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. బుధవారం ఉదయం కడపలోని సమగ్ర శిక్ష కార్యాలయంలో అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి.అనురాధను యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ జిల్లాలో కేజీబీవీలో ప్రిన్సిపాల్స్‌గా, ఉపాధ్యాయినీలుగా పనిచేస్తున్న 25 మంది వివిధ కారణాలతో తమను సుదూర ప్రాంతాలకు బదిలీ చేయవద్దని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారన్నారు. కేజీబీవీ టీచర్ల వినతిని పరిశీలించిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం 25 మంది ఉపాధ్యాయినీలను వారు కొనసాగుతున్న పాత స్థానాల్లోనే కొనసాగించాలని తీర్పు ఇచ్చిందన్నారు. అప్పటికే ఆ ఉపాధ్యాయులకు బదిలీ నిర్వహించినందున, యుటిఎఫ్ కడప జిల్లా శాఖ పక్షాన సమగ్ర శిక్ష రాష్ట్ర కార్యదర్శి దేవానంద రెడ్డిని కలిసి కోర్టు తీర్పును అమలు చేయాలని కోరామన్నారు. ఆ మేరకు కోర్టు తీర్పును గౌరవిస్తూ 25 మంది కేజీబీవీ ఉపాధ్యాయులను పాత స్థానాల్లోనే కొనసాగించాలని రాష్ట్ర కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారని, దీంతో సదరు ఉపాధ్యాయులు గత వారం పాత స్థానాల్లో చేరారని తెలిపారు. అయితే అధికారులు ఒకవైపు కోర్టు తీర్పును అమలు చేస్తున్నట్లు ప్రకటిస్తూనే, మరోవైపు వారికి మళ్లీ బదిలీలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. తక్కువ వేతనాలతో చాకిరీ చేస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయులను సుదూర ప్రాంతాలకు బదిలీ చేసి ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. వీరిలో కొంతమంది అనారోగ్య సమస్యలతో, మరి కొంతమంది ఆర్థిక ఇబ్బందులతో సుదూర ప్రాంతాలకు వెళ్లి విధులు నిర్వర్తించలేని పరిస్థితులలో ఉన్నారని పేర్కొన్నారు. అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి గౌరవ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పును అమలు పరుస్తూ పాత స్థానాల్లోనే వారు కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే గత ఏప్రిల్ మాసంలో పనిచేసిన పార్ట్ టైం పిజిటిలకు మార్చి మాసం వరకే వేతనం చెల్లించారని, ఏప్రిల్ మాసానికి ఇప్పటివరకు వేతనం చెల్లించకపోవడం తగదన్నారు. తక్షణమే ఏప్రిల్ మాసానికి సంబంధించిన వేతనాన్ని చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉన్నత న్యాయస్థానం తీర్పు మేరకు కేజీబీవీ ఉపాధ్యాయినీలను పాత స్థానంలోనే కొనసాగించాలని, లేనిపక్షంలో యూటీఎఫ్ పక్షాన ఆందోళన చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.గోపీనాథ్, ఎస్.ఎజాస్ అహ్మద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వై.రామకేశవ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**: ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి**





**బేతంచెర్ల:ఆగస్టు 6(ప్రజా జ్యోతి)**రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకంగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తోందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. “ఇంటింటికి తెలుగుదేశం” కార్యక్రమంలో భాగంగా గురువారం బేతంచెర్ల మండలంలోని కొలుములపల్లె, బలపాలపల్లె గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ప్రజలను నేరుగా కలుసుకున్నారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే స్థానికుల సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు తాగునీటి సరఫరా, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, పింఛన్లు, ఇతర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు చేరేలా కృషి జరుగుతోందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, వారి సూచనలు, సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమవుతూ వారి అభిప్రాయాలను తెలుసుకోవడమే ,ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ డి. వెంకటేశ్వరరావు, ఎస్సై రమేష్ బాబు, మండల టీడీపీ కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, నంద్యాల పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి ఉన్నం సుధాకర్, పోలూరు శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారి శ్రీనివాసులు , మాజీ ఎంపీటీసీ జాకిరిల్లా బేగ్, బుగ్గన ప్రభాకర్ రెడ్డి, భీమేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్ రామాంజనేయులు, మండల టీడీపీ మాజీ ఉపాధ్యక్షుడు రామనాథం, వార్డు సభ్యుడు జగదీష్, జనార్ధన్, మద్దిలేటి సోమశేఖర్, ప్రేమ్ కుమార్, ఎన్. భీశ్వేశ్వరయ్య, నాగ శేషు, ముద్దారం డీలర్ మహేష్, నాగరాజు, ఈశ్వరయ్య, మండల ఐటీడీపీ అధ్యక్షుడు మరికుంట మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

# మితిమీరిన శబ్దాలతో కేకలు వేస్తే ఊరుకోం

**గొల్లప్రోలు ఎస్ఐ నౌడ్ రామకృష్ణ**

**పట్టణంలో ముమ్మర వాహన తనిఖీలు, జరిమానాలు**

**మైనర్లకు బైక్‌లు ఇస్తే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు**



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పరిధిలో గురువారం సాయంత్రం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలలు ముగిసే సమయంలో కొంతమంది యువకులు మోటార్ బైక్‌ల ఒరిజినల్ సైలెన్సర్లను మార్చి, మితిమీరిన శబ్దాలు చేస్తూ రోడ్లపై తిరుగుతున్నారనే ఫిర్యాదులతో పోలీసులు రంగంలోకి దిగారు. రహదారులపై ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న యువతపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా హెల్మెట్ లేని వారిని, వాహన పత్రాలు సరిగ్గా లేని వారిని అడ్డుకుని జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా గొల్లప్రోలు ఎస్ఐ నౌడ్ రామకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థుల, సాధారణ ప్రజల భద్రతకు భంగం కలిగిస్తే సహించేది లేదన్నారు. మైనర్ డ్రైవింగ్‌ను పూర్తిగా నిషేధించాలని, అవగాహన లేకుండా పిల్లలకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కూడా చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. పట్టణంలో ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

## తెలుగుదేశం పార్టీతోనే సంక్షేమం.......



**చాగలమర్రి , ఆగస్టు 06( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** తెలుగుదేశం పార్టీతోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యమని పార్టీ పట్టణ అధ్యక్షుడు మౌలాలి, యూనిట్ ఇన్చార్జి జెట్టి నాగరాజు తెలిపారు. బుధవారం చెంచు కాలనీలో ఇంటింటికీ టీడీపీ నిర్వహించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలు టీడీపీకి అండగా నిలవాలని కోరారు. రాజేంద్ర, బారిక్ చామల్, జల్సాగౌస్, యల్లంపల్లె శంకర సుబ్బారావు పాల్గొన్నారు.

## పొంపన్న గౌడ్‌కు పరామర్శ..



**నందవరం , అగస్ట్ 06(ప్రజా జ్యోతి ):** బైక్ ప్రమాదంలో గాయపడిన కమ్యూనిస్టు నాయకుడు, కర్నూలు జిల్లా కార్యదర్శి పొంపన్న గౌడ్‌ను టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మాచాని సోమనాథ్, బీజేపీ కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్‌లు ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో పరామర్శించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

## గోళ్లగూడెంలో కల్వర్టుకు గ్రామస్తుల స్వచ్ఛంద మరమ్మతులు

**శ్రమదానంతో సమస్య పరిష్కారం**

**ప్రభుత్వ సాయం కోసం నిరీక్షించక ముందుకు వచ్చిన ప్రజలు సుగమమైన రాకపోకలు**



గోళ్లగూడెం గ్రామంలో కల్వర్టు వద్ద మట్టి పోస్తున్న గ్రామస్తులు



ట్రాక్టర్ సహాయంతో మట్టిని తరలిస్తున్న గ్రామస్తులు

**ఎటపాక, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలంలోని గోళ్లగూడెం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న కల్వర్టు సమీప రహదారిని గ్రామస్తులు, రైతులు గురువారం స్వచ్ఛంద శ్రమదానంతో మరమ్మతు చేసి ఆదర్శంగా నిలిచారు. ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూడకుండా తమ గ్రామ సమస్యను తామే పరిష్కరించుకోవాలనే సంకల్పంతో ముందుకు వచ్చి ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలించి కల్వర్టు వద్ద పోశారు. అనంతరం రహదారిని చదును చేసి వాహనాలు, ద్విచక్ర వాహనాలు, పాదచారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాకపోకలు సాగించేలా చర్యలు చేపట్టారు. దీంతో గ్రామ ప్రజలు, రైతులు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామస్తుల ఐక్యత, సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలిచిందని పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజల సహకారం ఉంటే గ్రామ సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ఇలాంటి శ్రమదాన కార్యక్రమాలు గ్రామాల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు బాచినేని మల్లేశ్వరరావు, బలుసు సునీల్, బలుసు సుబ్బారావు, దుదుకూరు కన్నయ్య, మల్లాడి దావీదు, కడియాల శ్రీను, యువకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## (ఎస్ ఐ ఆర్) పై బి ఎల్ ఓ లకు అవగాహన కల్పించిన తహసిల్దార్ బాలకిషన్..





**కంబదూరు ఆగస్టు 6:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**కంబదూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నందు గురువారం బి ఎల్ ఓ ల సమావేశాన్ని తహసీల్దార్ బాలకిషన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. (ఎస్ ఐ ఆర్) లో పొందుపరచవలసిన విషయాలపై యాప్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం నియమానుసారంగా వివరాలను పొందుపర్చాలని ఆయన సూచించారు. నిర్ణీత గడువు లోగా ఓటరు జాబితా లో సవరణ చేసి ,పారదర్శకంగా జాబితాను సిద్ధం చేయాలని ఆయన బి ఎల్ ఓ లను ఆదేశించారు.

# డీఎస్సీ 2025 అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి

- విద్యాశాఖ మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలి
- విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలి
- నిరుద్యోగ యువతికి తక్షణమే నిరుద్యోగ భృతి ప్రకటించాలి
- వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**డీఎస్సీ 2025 నియామకాలలో చోటుచేసుకున్న అక్రమాలపై వెంటనే సీబీఐ తో విచారణ జరిపించాలని వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్ అన్నారు. వైఎస్సార్సీపీ పార్టీ ఆదేశాల మేరకు గురు వారం నాడు ఆమదాలవలస మున్సిపాలిటీ ,మండల యువజన విద్యార్థి విభాగ సభ్యులతో నాయకులతో కార్యకర్తల ఆధ్వర్యం లో పార్టీ కార్యాలయం సమీపంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డేపల్లి రమేష్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో డీఎస్సీ వ్యవహారంలో చోటుచేసుకున్న అవకత వకలపై విద్యా శాఖ మంత్రి బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నపత్రాలను అప్లోడ్ చేసిన సిబ్బంది పరీక్షకు హాజరై మెరిట్ లో ముందుకు రావడం అనేక అనుమానాలకు దారి తీస్తుందన్నారు. ఎన్నో అనుమానాలతో జరిగిన డీఎస్సీ పరీక్షను రద్దు చేసి మళ్ళీ పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బకాయిలో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్లను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో ఎంతోమంది విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉద్యోగాలు లేక అవస్తలు పడుతున్న నిరుద్యోగులకు అండగా ఉంటాం అని ప్రగల్భాలు పలికి యువతను కూటమి ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందన్నారు. నిరుద్యోగ యువతకు అందిస్తామని చెప్పిన నిరుద్యోగ భృతిని తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కరిమి రాజేశ్వర రావు,సరుబుజ్జిలి ఎంపీటీసీ ప్రతినిధి సురవరపు నాగేశ్వరరావు, ఖండాపు గోవింద రావు, బెవర మల్లేశ్వరరావు, కింజరాపు సురేష్ రావడ రవి , పొడుగు శ్రీనివాసరావు , ,గురుగుబెల్లి శ్రీనివాసరావు దుంపల శ్యామ్ కుమార్,బొడ్డేపల్లి విశ్వేశ్వరరావు, సిల్లా మల్లికార్జున రావు, మొండేటి కూర్మ రావు, మామిడి కిరణ్ కుమార్, హేమంత్ కుమార్,దన్నన అజయ్ కుమార్, సూర భాను, బొడ్డేపల్లి మన్మధ రావు, బమ్మిడి రాము, తమ్మినేని వెంకటరావు,మామిడి రమేష్ కుమార్, కూన రామకృష్ణ, పొదిలపు తిరుపతి రావు,బొడ్డేపల్లి వెంకటరమణ మూర్తి, చల్ల సింహాచలం, బూర గోపాల్ రావు, తమ్మినేని వెంకటరావు, వెలమల విష్ణు మూర్తి, నవీరి శ్రీను, నవీరి సంగమేశ్వరరావు, ముచుపల్లి నర్సింహమూ ర్తి, సంపతిరావు రామ రావు, సవాలపురపు లక్ష్మణరావు, పందిరిపల్లి ఉత్తమ్ కుమార్, బొడ్డేపల్లి రవికుమార్, కూసు మంచి శ్యాంప్రసాద్, గురుగుబెల్లి అప్పలనాయుడు, సత్యనా రాయణ, ఇప్పిలి శ్రీనివాసరావు, దీపాల కిరణ్ కుమార్, కూటికుప్పల సన్యాసిరావు, బగ్గ కుమార్, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు .

## డీఎస్సీ అక్రమాలపై జగ్గంపేట వైసీపీ ఇంచార్జి తోట నరసింహం పోరుబాట.

--మంత్రి నారా లోకేష్ రాజీనామాకు తోట రాంజీ డిమాండ్..
--జగ్గంపేటలో రిలే నిరాహార దీక్షలు..
--పాల్గొన్న నియోజకవర్గ వైసీపీ నాయకులు,కార్యకర్తలు..



**కాకినాడ జిల్లా ఆగస్టు 6 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**డీఎస్సీ వ్యవహారంలో జరిగిన అవకతవకలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగ్గంపేటలో ఆందోళనకు శ్రీకారం చుట్టారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు 'ఏపీ జెన్-జెడ్ వార్' కార్యక్రమంలో భాగంగా గురువారం జగ్గంపేట పట్టణంలోని స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద తొలిరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు.జగ్గంపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్,మాజీ మంత్రి, మాజీ ఎంపీ తోట నరసింహం,రాష్ట్ర వైసీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీరాంజీ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దీక్ష కొనసాగింది.డీఎస్సీ నియామకాల విషయంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని,నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని,ఈ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు.రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న వారికి తోట నరసింహం నిమ్మరసం ఇచ్చి తొలిరోజు దీక్షను విరమింపజేశారు.యువత భవిష్యత్తు,నిరుద్యోగుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని వైసీపీ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురామ్,జగ్గంపేట పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా, నాయకులు శరకణం అచ్చిరాజు,జాన్ వెస్లీ,బండారు వర ప్రసాద్,గుర్రం అబ్బు,జిల్లా,నియోజకవర్గ,మండల స్థాయి అనుబంధ విభాగాల నాయకులు,కార్యకర్తలు,విద్యార్థి విభాగం ప్రతినిధులు

## కూటమి రెండేళ్ల పాలనపై ఎమ్మెల్యే సత్యప్రభ ఇంటింటా ప్రచారం

టి రాయవరంలో అభివృద్ధి,సంక్షేమంపై ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే..



**కాకినాడ జిల్లా ఆగస్టు 06(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలంలోని రాయవరం గ్రామంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన,అభివృద్ధి,సంక్షేమంపై నిర్వహించిన కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పాల్గొన్నారు.గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.గ్రామ టీడీపీ నాయకుడు తటవర్తి సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా,కూటమి నాయకులు సింగిలిదేవి సత్తిరాజు, సుంకర సోమరాజు,గొంతిన సురేష్,అడ్డాల త్రిమూర్తులు,చక్కపల్లి మందేశ్వరరావు,లొండ లోవరాజు,యర్రాబత్తుల గోవిందు నాయుడు,రామకుర్తి కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాహితమే లక్ష్యంగా పనిచేయాలి

అధికారులకు సూచించిన ఆచంట ఎమ్మెల్యే పితాని.



**పో.దూరు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.ఆగస్టు 8.** ప్రజాహితమే లక్ష్యంగా ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయాలని ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు పితాని సత్యనారాయణ అధికారులకు సూచించారు. గడపగడపకు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా గురువారం పోదూరు మండలంలోని తూర్పుపాలెం,పండితవిల్లూరు గ్రామాలలో శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మండల నాయకులు స్థానిక నాయకులతో కలిసి గడపగడపకు పర్యటించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లుగా చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. స్థానికులు తెలిపిన ప్రజా సమస్యలు స్వయముగా తెలుసుకున్నారు. త్రాగునీరు, విద్యుత్తు, డ్రైనేజీ వంటి ప్రజా సమస్యలు విన్న వెంటనే.. అక్కడికక్కడే సంబందిత అధికారులకు దశల వారీగా పరిష్కరించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తోడ్పాటుతో రాష్ట్రాన్ని అనతి కాలంలోనే సంక్షేమం అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళుతున్నారన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకువెళ్లడంలో కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తూ రెండేళ్లలో ప్రజల నమ్మకం చూరగొంటున్నారంటున్నారు. మండల టిడిపి అధ్యక్షులు రుద్రరాజు రమేష్ రాజు మండల టిడిపి కార్యదర్శి శీలం వాసు నియోజకవర్గ టిడిపి నాయకులు గణపతినీడి రామ్మోహన్ రావు సీనియర్ టిడిపి నాయకులు కాను మిల్లి మోహన్ రావు స్థానిక టీడీపీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జీవ వైవిధ్యానికి ఆధారం చెట్లే.. రుద్రవరం రేంజ్ ఆఫీసర్ ....

విత్తన మట్టిబంతులను చల్లుతున్న అటవీ అధికారులు .........



**చాగలమర్రి , ఆగస్టు 6( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** జీవ వైవిధ్యానికి ఆధారం చెట్లేనని అడవులలో మొక్కలను పెంచి పర్యావరణానికి సహకరించుటకు అటవీ ఉన్నదాధికారుల ఆదేశాల మేరకు విత్తన మట్టిబంతులను అడవులలో చల్లుతున్నట్లు రుద్రవరం రేంజ్ ఆఫీసర్ ముత్తుజావలి గురువారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 2.5 విత్తన మట్టిబంతులను అడవులలో చల్లినట్లు ఆయన తెలిపారు. చెట్ల జాతుల పెరుగుదల వాతావరణ మార్పు తట్టుకునే విధంగా విత్తన మట్టిబంతులను వెదజల్లుతున్నట్లు ఆయన తెలిపారు. రుద్రవరం రేంజ్ పరిధిలోని వనిపెంట, చెంచుగూడెం, చిన్న వంగలి పెద్ద వంగలి తదితర గ్రామాలలో విత్తన బంతులను వెదజల్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దొంగలు బాబోయ్....దొంగలు...గేదెల దొంగలు...!!




**జి.కొండూరు :( ఆగస్టు 06,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలంలో పలు గ్రామాల్లో దొంగలు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో బైకులు పోయానని బాధితులు పోలీస్ స్టేషన్ ఆశ్రయిస్తుంటే... మరికొన్ని గ్రామాల్లో రాత్రికి రాత్రి గేదలు దొంగిలించారని... బాధితులు పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదు చేస్తూ బోరున విలపిస్తున్నారు. ఈ మధ్యకాలంలో జి.కొండూరు మండలంలో దొంగతనాలు విపరీతంగా పెరిగాయి. దీనికి తోడు మండలంలో పలు గ్రామాల్లో జూదం... కోడిపందాలు విపరీతంగా పెరిగాయి. అసాంఘిక కార్యక్రమాలను అరికట్టాల్సిన పోలీసులు... కుంటి సాకులు చూపుతూ... శాంతి భద్రతలను కాపాడే విషయంలో పోలీసులు అలసత్వం వహించడం వలన... దొంగతనాలు పెట్రేగి పోతున్నాయని మండలంలో పలువురు ఆవేదన చెందుతున్నారు. దొంగలు దొరికిన సొమ్ములు రికవరీ చేస్తూ,దొంగలించబడిన వాటిని రికవరీ చేయిస్తూ.... దొంగల పై ఎలాంటి కేసులు నమోదు చేయడం లేదని పలువురు బహిరంగనే చెబుతుండటం విశేషం...!!ఈ మధ్యకాలంలో వెల్లటూరు, కుంటముక్కల, చిన్న నందిగామ, గణపవరం, మైలవరం తదితర చోట్ల గేదలను దొంగలించి వినుకొండ ప్రాంతంలోని ఒక సంతలో గేదెలను దొంగలు విక్రయించినట్లు తెలుస్తుంది.వెల్లటూరు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా దొంగలను పట్టుకొని గేదెలను రికవరీ చేసినట్లు ప్రచారం జరుగుతుంది. కానీ పోలీసులు దొంగలపై కేసును నమోదు చేయలేదని ప్రచారం జరుగుతుంది. ఈ విషయం పై ప్రజా జ్యోతి విలేఖరి స్టేషన్ ఎస్సై ని వివరణ కోరగా... ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జి. కొండూరు మండలంలో పలు గ్రామాల్లో గేదెల పోయిన మాట వాస్తవమేమని,అలాగే మైలవరంలో పరిసర ప్రాంతాల్లో 32 గేదెలు పోయినట్లు అలాగే వెల్లటూరు,కుంటుముక్కల, గణపవరం తదితర గ్రామాల్లో 6 గేదలు దొంగలు...దొంగలించినట్లు ఫిర్యాదులు బాధితులు ఇచ్చారని ర2 గేదెలను రికవరీ చేసినట్లు మరొక గేదెను రికవరీ చేస్తున్నట్లు తెలిపారు. పోయిన అలాగే దొంగలించబడిన అన్ని గేదెలు దొరికాక ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు. గేదెలు ఎప్పుడు పోయాయో...ఎప్పుడు దొంగలించపడ్డాయో.... తెలియక కొందరు అయోమయంగా ఫిర్యాదులు చేస్తున్నారని, ఏది... ఏమైనా త్వరలోనే దొంగలను పట్టుకుంటామని బాధితులకు న్యాయం చేస్తామని ఎస్సై తెలిపారు.

## ఘనంగా సలేకేరి వైసిపి యువ నాయకుడు అదిరెడ్డి జన్మదిన వేడుకలు



**కౌతాళం ఆగస్టు 06 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోని సులేకేరి గ్రామంలో గురువారం రోజున వైసీపీ యువ నాయకుడు ఆది నారాయణ రెడ్డి గ్రామ ప్రజల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మా ఆదినారాయణ రెడ్డి మరెన్నో జరుపుకోవాలని అలాగే హాయో ఆరోగ్యాల తో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అలాగే ముందు ముందు మా ఆదినారాయణ రెడ్డి ఉన్నత పదవులు పొందాలని కోరుకుందాం అని వారు తెలిపారు. గ్రామ యువకులు పుట్టినరోజు సందర్భంగా ఫోటోను జ్ఞాపకంగా అందించడం జరిగింది.అనంతరం కేక్ కట్ చేసి మరొకసారి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## ప్రజా సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం: మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ



**బేతంచర్ల, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి)** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 2 ఏళ్ల నమ్మకం - సంక్షేమం, అభివృద్ధి-ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం 11వ రోజు బేతంచర్ల పట్టణంలోని 13వ వార్డు దుర్గపేట ప్రాంతంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి సతీమణి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.అనంతరం సుజాతమ్మ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ప్రజల వద్దకే వెళ్లి వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకోవడం ద్వారా పాలనను మరింత ప్రజలకు చేరువ చేస్తున్నామని చెప్పారు. ప్రజలు తెలుగుదేశం పార్టీపై చూపుతున్న ఆదరణ, విశ్వాసం మరింత బాధ్యతను పెంచుతోందని అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్ , సీఐ డి. వెంకటేశ్వరరావు, ఎస్ఐ రమేష్ బాబు , మండల టిడిపి కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య , కర్నూలు అడ్వకేట్స్ భాస్కర్ రెడ్డి, కృష్ణ వర్ధన్ రెడ్డి , నాయకురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మీ, జాకిరిల్లా బేగ్,బుగ్గన ప్రభకర్ రెడ్డి , భీమేశ్వర్ రెడ్డి, తిరుమలేష్ చౌదరి ,10 వార్డ్ కౌన్సిలర్ రామాంజనేయులు, బిజెపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమోహన్,టిడిపి నాయకుడు గూటం శివ, టైలర్ రాముడు , ఐటిడిపి మండల అధ్యక్షుడు మరికుంట మాధవ్ , పుట్టపాశం వెంకటేశ్వర్లు, తిమ్మారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచుగా నేను పోటీ చేస్తా...!!

పజ్జూరు నాగమల్లేశ్వరరావు విన్నపం....!!!



**జి.కొండూరు :( ఆగస్టు 06,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మండల కేంద్రమైన జి. కొండూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత. మాజీ 14వ వార్డ్ మెంబర్ పజ్జురు నాగమల్లేశ్వరరావు గురువారం ప్రజా జ్యోతి విలేఖరితో పత్రికా ముఖంగా మాట్లాడుతూ.... అక్టోబర్ లో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో... తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున జి.కొండూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ... సర్పంచ్ పదవులు పోయినాక... అధికారుల పాలన అధ్వానంగా ఉందన్నారు. గ్రామంలో పారిశుధ్యం అద్వానంగా ఉందన్నారు. కొన్నిచోట్ల డ్రైనేజీలు చెత్తా...చెదారంతో నిండి రహదారులు పైనే నీరు పారుదల అవుతూ దుర్వాసన వెదజల్లుతుందన్నారు. అలాగే ఇప్పటివరకు ఎంతో మంది గ్రామ సర్పంచు గా పదవులు నిర్వహించిన హిందూ స్మశాన వాటిక ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తాను సర్పంచ్ గా గెలుపొందితే హిందూ హిందూ స్మశాన వాటికను అభివృద్ధి పరచడంతో పాటు,త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తానని, అలాగే డ్రైనేజీ సమస్యలను పరిష్కరించి గ్రామంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయించి,గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తాను 14వ వార్డు గ్రామ ప్రజలతో పాటు, గ్రామంలో అత్యధిక మంది తాను సర్పంచ్ గా పోటీ చేయాలని కోరుతున్నారని,గ్రామ ప్రజల కోరిక మెరుకు తాను సర్పంచ్ గా వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంనే నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ... ఒకవేళ పార్టీ అధిష్టానం వైకాపా యువనేత వేములకొండ నవీన్ కి సర్పంచ్ గా పోటీ చేయమని ఆదేశిస్తే... నేను పోటీ నుండి తప్పుకుంటానని నవీన్ గెలుపు కోసం పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఒక వేళ వేములకొండ నవీన్ కాకుండా,ఎవరైనా పోటీ చేస్తే నేను పోటీలోనే ఉంటానని తెలిపారు. పార్టీ అధిష్టానం యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని నాగమల్లేశ్వరరావు కోరారు.



# ఆ భ్రమ నుంచి బయటపడాలి!

యాక్షన్‌తో పాటు తనదైన శైలిలో చక్కటి కామెడీని పండిస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తుంటారు హీరో వరుణ్‌తేజ్. ఆయన నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' నేడు ప్రేక్షకుల ముందుకొస్తున్నది. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో హారర్, సూపర్‌నేచురల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమాను తెరకెక్కించారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్‌ఫ్రేమ్ సంస్థలు నిర్మించాయి. నాన్‌స్టాప్ ఎంటర్‌టైనర్ ఇదని, రెండున్నర గంటల పాటు ప్రేక్షకుల్ని నవ్వుల్లో ముంచెత్తుతుందని వరుణ్‌తేజ్ చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం ఆయన విలేకరులతో ముచ్చటించారు. దర్శకుడు గాంధీ ఈ కథ చెప్పినప్పుడు నవ్వుతూనే ఉండిపోయా. కోవిడ్ తర్వాత ఎక్కువగా సీరియస్, యాక్షన్ సినిమాలొచ్చాయి. ఎప్పటి నుంచో హాస్య ప్రధానంగా ఓ సినిమా చేయాలనుకుంటున్నా. ప్రేక్షకుల్ని రెండున్నర గంటల పాటు నవ్వించాలనే ఉద్దేశ్యంతో ఈ సినిమా చేశాను.

పొడవుగా, భారీ కటౌట్‌తో కనిపించే హీరోలకు కామెడీ సినిమాలు అంతగా సెట్‌కావనే అభిప్రాయం ఉంది. ఆ భ్రమ నుంచి బయటకు రావాలి. నిజానికి నటుడు అన్ని రకాల పాత్రలు చేయాలి. పాత్రను సరిగ్గా డిజైన్ చేస్తే అద్భుతంగా కామెడీ పండుతుంది. 'కొరియన్ కనకరాజు'లో యాక్షన్‌తో పాటు కామెడీ కూడా బాగా కుదిరింది.

ఈ సినిమా ప్రమోషన్స్‌ని చాలా కొత్తగా నిర్వహించాం. కంటెంట్‌కు కనెక్ట్ అయ్యే విధంగా ప్రచార కార్యక్రమాలకు రూపకల్పన చేశాం. ట్రైలర్‌లోనే కథ మొత్తం చెప్పి ప్రేక్షకుల్ని సినిమా కోసం ముందస్తుగా ప్రిపేర్ చేశాం. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలకు కూడా సరిపడా సమయం దొరకడంతో సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. దాంతో విజయంపై ధీమా పెరిగింది.

ఈ సినిమా కోసం కొరియన్ భాష నేర్చుకున్నా. నాకు కొత్త పాత్రలు చేయడం, కొత్త వ్యక్తిలా జీవించడం చాలా ఇష్టం. ప్రతి పాత్రలో నేను కనిపించకుండా..నా క్యారెక్టర్ మాత్రమే కనిపించేలా కష్టపడతాను. ఈ సినిమాలో నా పాత్ర రెండు భిన్న పార్శ్వాల్లో సాగుతుంది. నటుడిగా ఛాలెంజింగ్ రోల్ చేసినందుకు సంతృప్తిగా ఉన్నా. ఇందులో నా హెయిర్‌స్టైల్ మొదలుకొని బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ...ఇలా ప్రతీ విషయం కొత్తగా అనిపిస్తుంది.

ఈ సినిమా ప్రీమియర్‌షోస్ బుకింగ్స్ అన్నీ ఫుల్ అయిపోయాయి. ఓవర్‌సీస్‌లో కూడా సూపర్‌రెస్పాన్స్ వస్తున్నది. ప్రచార చిత్రాల ద్వారా సినిమా కంటెంట్ ప్రేక్షకులకు బాగా రీచ్ అయింది. సినిమా కూడా అందరి అంచనాలకు తగినట్లుగా ఉంటుంది. నా తదుపరి సినిమా 'బరి' తాలూకు ప్రీప్రొడక్షన్ వర్క్ జరుగుతున్నది. పూర్తి స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో నడిచే కథ ఇది. నేను చిన్నప్పటి నుంచి వాలీబాల్ ఆడేవాడిని. అది ఈ సినిమాకు బాగా హెల్ప్ అవుతున్నది. ఇందులో మా నాన్న కూడా కీలక పాత్రను పోషిస్తున్నారు. ఆయనతో కలిసి నటించాలనే కోరిక 'బరి' సినిమాతో నెరవేరబోతున్నది.




# 100 కోట్ల వ్యూస్‌తో చరిత్ర సృష్టించిన 'రామాయణ' ట్రైలర్

నితీష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రామాయణ: పార్ట్-1' ట్రైలర్ అన్ని భాషలు, డిజిటల్ వేదికలు కలిపి 100 కోట్ల (1 బిలియన్) వ్యూస్ సాధించి భారతీయ సినీ చరిత్రలో అరుదైన రికార్డు నెలకొల్పింది. ఇప్పటివరకు ఏ భారతీయ సినిమా ట్రైలర్ ఈ ఘనత సాధించలేదు. హిందీ ట్రైలర్ ఒక్కటే 'వరల్డ్ ఆఫ్ రామాయణ' ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో 588 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించింది. యూట్యూబ్, ఫేస్‌బుక్, ఎక్స్ తదితర వేదికల్లో కూడా భారీ స్పందన లభించింది. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతాదేవిగా, యశ్ రావణుడిగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్ర ట్రైలర్ అద్భుతమైన విజువల్స్, విజువల్ ఎఫెక్ట్స్, హాన్స్ జిమ్మర్--ఏ.ఆర్. రెహమాన్ సంగీతంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమా దీపావళి కానుకగా నవంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఇటీవల ఈ చిత్రబృందం ఇంగ్లిష్ ట్రైలర్‌ను కూడా విడుదల చేసింది. అంతర్జాతీయ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని ఏఐ ఆధారిత సరికొత్త లిప్-సింక్ టెక్నాలజీని ఉపయోగించి ఈ వెర్షన్‌ను రూపొందించారు. అంతేకాకుండా, ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా సోనీ పిక్చర్స్ విడుదల చేయనుండటం విశేషం.

# ఫ్యామిలీ యాక్షన్ డ్రామా

విక్రమ్ సహిదేవ్, సంధ్యావశిష్ట, తారక్ పొన్నప్ప ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం'అనకాపల్లి' త్వరలో ప్రేక్షకుల ముందుకొస్తున్నది. ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కాండ్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కిన నిర్మించారు. బుధవారం ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లిలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నటుడు సోనూసూద్ ముఖ్యఅతిథిగా హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందించారు. తన సొంత ఊరు అనకాపల్లిలో ఈ వేడుక జరగడం ఆనందంగా ఉందని, ఫ్యామిలీ..యాక్షన్ అంశాల కలబోతగా ఈ సినిమా ఆకట్టుకుంటుందని నిర్మాత త్రినాథరావు నక్కిన తెలిపారు. అనకాపల్లిలోని రియల్ లొకేషన్లలో షూటింగ్ చేశామని నిర్మాత కాండ్రేగుల నాయుడు చెప్పారు. ఈ వేడుకలో చిత్రబృందమంతా పాల్గొన్నారు.



## కాకులు తల్వార్లు పడితే..

నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న సికింద్రాబాద్ నేపథ్య పీరియాడిక్ చిత్రం 'ది ప్యారడైజ్'. నిర్మాణ దశ నుంచే ఈ సినిమా భారీ హైప్‌ని క్రియేట్ చేస్తున్నది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 24న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా గురువారం టీజర్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో జడల్ అనే పవర్‌ఫుల్ పాత్రలో నాని కనిపించబోతున్నారు. 'ఈ జాగా ఎవరిది? ఈ దేశమెవరిది? అంటూ నాని బిగ్గరగా నినాదాలు చేస్తూ తన వారిలో చైతన్యాన్ని రగిల్చే సన్నివేశాలతో టీజర్ ఆసక్తికరంగా మొదలైంది. ప్యారడైజ్ తాలూకు ప్రపంచాన్ని ఆవిష్కరిస్తూ తన జాతి జనుల కోసం ఆధిపత్య శక్తులతో పోరాడే యువకుడిగా నాని పాత్రను శక్తివంతంగా చూపించారు. 'అణచబడ్డ మన జాతి మర్లబడాలే..ఛీ అని చీదరించుకున్న నలుపురంగే మన జెండా. కాకి దానిమీద గుర్తు. కాకులు తల్వార్లు పడితే ఏమవుతుందో చూపిద్దాం' అంటూ నాని చెప్పిన సంభాషణలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

# 20 నిమిషాల ఎపిసోడ్ కోసం 60 రోజుల షూటింగ్..

రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా పాన్ వరల్డ్ స్థాయిలో అత్యంత భారీ బడ్జెట్‌తో 'వారణాసి' అనే చిత్రం రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో రుద్ర, శ్రీరాముడిగా రెండు పాత్రల్లో కనిపించనున్నారు మహేశ్‌బాబు. దాదాపు 20 నిమిషాల పాటు సాగే రామాయణం ఎపిసోడ్‌లో రాముడిగా మహేశ్ ప్రెజెన్స్ అద్భుతంగా ఉంటుందని సమాచారం. తెరపై కనిపించే ఈ 20 నిమిషాల ఎపిసోడ్ చిత్రీకరణకు దాదాపు 60 రోజులు పట్టిందట. ఇక ఈ చిత్రంలో ప్రియాంకా చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్న విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం వరకు ఈ చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో జరగ్గా, మహేశ్ పాల్గొన్నారట. ఆ తర్వాత చిన్న బ్రేక్ తీసుకుని వెకేషన్ వెళ్లారు. మరి... బర్త్ డే సందర్భంగా 'వారణాసి' చిత్రం నుంచి మహేశ్‌బాబు ప్రత్యేక పోస్టర్‌ని కానీ వేరే ఏదైనా అప్‌డేట్ కానీ ఇస్తారేమో చూడాలి. ఎస్ఎస్ కార్తికేయ, కేఎల్ నారాయణ నిర్మిస్తున్న ఈ చిత్రం 2027 ఏప్రిల్ 7న విడుదల కానుంది. దాదాపు 120 దేశాల్లో 'వారణాసి'ని రిలీజ్ చేయనున్నారు.

**విదేశాల్లో బర్త్‌డే సెలెబ్రేషన్స్**

నటుడిగా ఎంత బిజీగా ఉన్నా ఫ్యామిలీకి తగినంత సమయాన్ని కేటాయిస్తుంటారు మహేశ్‌బాబు. షూటింగ్స్‌కి గ్యాప్ దొరికినప్పుడు ఫ్యామిలీతో వెకేషన్ ప్లాన్ చేసుకుంటారు. ప్రస్తుతం తన కుటుంబంతో సహా మహేశ్ విదేశాల్లో ఉన్నారు. ఈ నెల 9న ఈ హీరో పుట్టినరోజు. సో... బర్త్ డే వేడుకను అక్కడే జరుపుకుంటారు. ఆ తర్వాత హైదరాబాద్ చేరుకుని 'వారణాసి' సినిమా షూట్‌లో పాల్గొంటారు.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,